# జీవిత సభ్యతం

**2012** ఆగష్టు – సెప్టెంబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | సెప్టెంబర్ | పి. శ్రీహర్ష, బెంగుళూరు | రూ. 1000.00 |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు). 2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు. 3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

## మా అడ్రస్:

**ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్,**

**ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500087.**

**ఫోన్:99595-53218,**

**email: malladisukku@gmail.com**

# మెహెరాబాద్ అభివృద్ధికై

మెహెరాబాద్ అభివృద్ధికై బాబా ట్రస్టుకు విరాళాలు అందజేయవల్సిందిగా ట్రస్టు చైర్మన్ భావూ కల్చూరీ ఒక ప్రకటనలో కోరారు. డొనేషన్లు ఆన్‌లైన్ బ్యాంకు అక్కౌంటు -Bank of Maharashtra, M.G. Road Br. Ahmednagar (M.S) SB Account No. 20098450037, IFSC code MAHB0000024 ద్వారా ఆన్‌లైన్‌లో పంపవల్సిందిగా కోరుతున్నారు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక



సంపుటి :12 సంచిక: 05 హైదరాబాద్ 2012 సెప్టెంబరు పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com** వార్షిక సభ్యత్వం : రూ.100/-

# జూబ్లీబాబా సెంటర్ 26వ వార్షికోత్సవం

**2012 నవంబరు 18, ఆదివారం, 9 a.m - 7 p.m**

హైదరాబాద్‌లోని జూబ్లీ బాబా సెంటర్ 26వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక బాబా ప్రేమిక సహవాస్ 2012 నవంబరు 18, ఆదివారం ఉదయం 9 నుండి రాత్రి 7 వరకూ ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ పి. రాజేంద్రమెహెర్ **(98490 46848)** ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖోజాగూడా - మనోనాశ్ కొండ

అలాగే, ఖోజాగూడాలోని మనోనాశ్ కొండపై అక్టోబరు 21న, ఆదివారం ఉ. 10 నుండి మ. 12.30 దాకా బాబా సహవాస్ ఏర్పాటుచేసినట్లు శ్రీ రాజేంద్రమెహెర్ తెలిపారు. ఖోజాగూడా దాకా వెళ్ళేందుకు మల్కాజిగిరి, చైతన్యపురి, కోఠి బాబా సెంటర్‌ల నుండి ఉ. **8** గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామని అన్నారు.

# మెహెర్‌బాబా ప్రవచనములు

## జూబ్లీ హిల్సులోని బాబా సెంటర్‌లో ప్రతి నెలా మూడవ ఆదివారం

మెహెర్‌బాబా పలు సందర్భాలలో ఇచ్చిన అనేక ప్రవచనాలపై జూబ్లీ హిల్సులోని బాబా సెంటర్‌లో ప్రతి నెలా మూడవ ఆదివారం ఉ. 10.30 నుండి 12 గంటల దాకా ఒక ప్రత్యేక గోష్ఠి ఏర్పాటు చేశారు. ఉ. 10 నుండి 10.30 బాబా ప్రార్థనలు, భజనలు ఉంటాయి. అనంతరం బాబావారి ప్రవచనాలపై ప్రసంగం ఉంటుందని, ఆసక్తిగల వారు తప్పక హాజరుకావాలని కార్యదర్శి శ్రీ రాజేంద్ర మెహెర్ తెలియజేశారు. కాగా బాబా ప్రవచనాలను అధ్యయనం చేసిన బాబా భక్తులు, ఈ గోష్ఠిలో సాధికారికంగా ప్రసంగించేందుకు ఆసక్తిగల వారు తమ వివరాలు శ్రీ బి. రామక్రిష్ణయ్య లేదా రాజేంద్ర మెహెర్ **(98490 46848) లకు** పంపవల్సిందిగా కోరుతున్నారు. కంప్యూటర్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగల్గినవారికి తగిన సౌకర్యం ఇక్కడ వుందన్నారు.

బాబా భక్తులందరికీ ఇదొక చక్కని అవకాశం. మెహెర్‌బాబా ప్రవచనములు ఇంగ్లీషులో, తెలుగు అనువాదాలతో చక్కని గ్రంధాలు లభిస్తున్నాయి. ఐతే, ఇలాంటి గోష్ఠిలో పాల్గొని ఆ దరిమిలా పుస్తక పఠనం చేయగల్గితే అవతారుడు చెప్పిన అనేక సూక్ష్మమైన ఆధ్యాత్మిక విషయాలు సులువుగా తేటతెల్లమౌతాయని, నేరుగా పుస్తక పఠనం చేబడితే పుస్తకంలోని అంశాలు అర్థం చేసుకోవడం బహు కష్టమని ఈ విషయంలో అనేకమార్లు విఫల ప్రయత్నాలు చేసిన వారి నిశ్చితాభిప్రాయం. కాబట్టి మెహెర్‌బాబా ప్రవచనాలు తెలుసుకోగోరే బాబా ప్రేమికులకులందరికీ ఇదొక చక్కని అవకాశంగా భావించాలి.





# బాబా సందేశం

**నేను ధ్యానం కంటే**

**'ప్రేమ - సేవ' అనే అంశాలకు ప్రాధాన్యత ఇస్తాను.**

**I attach more importance to LOVE & WORK than meditation.**

**- MEHER BABA**

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | ప్రేమ-సేవ ప్రధానం | 6-10 |
| 3. | గుస్తాద్ జీ | 11-17 |
| 4. | సర్వధర్మాన్ పరిత్యజ్య... | 18 |
| 5. | మెహెర్ కిరణాలు | 19 |
| 6. | లార్డ్ మెహెర్ | 20-31 |
| 7. | మెహెర్ దేవుని కృపకై తపన | 32 |
| 8. | దమ్ నహీ | 33 |
| 9. | మరణం | 34-35 |
| 10. | మధుర జ్ఞాపకాలు | 36-37 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# మెహెరాబాద్‌లో ప్రాక్‌పశ్చిమ స్వర్ణోత్సవాలు

## 2012 నవంబరు 1 నుండి 4 వరకూ

2012 నవంబరులో మెహెరాబాద్‌లో East West Gathering 50th Anniversary 2012 నవంబరు 1 ఉదయం 9.30 నుండి నవంబరు 4 వ తేదీ సాయంత్రం 6.30 వరకూ ఓ నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నారు. 1962లో పూనేలో మెహెర్‌బాబా ప్రాక్‌పశ్చిమ సమావేశాలు జరిగి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా, ఆనాటి మధుర స్మృతులు స్మరించుకునేలా, ఈ సంబరాలు ఏర్పాటు చేశారు.

**నవంబరు ఒకటో తేదీ నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్యమైనది గావున, 2012 అక్టోబరు 30 లేదా 31 కల్లా మెహెరాబాద్‌కు చేరుకునేందుకు ప్రేమికులు ప్రయత్నించాలని బాబా ట్రస్టు ఒక ప్రకటనలో కోరింది.**

## ఆంధ్రా రెస్టు హౌస్‌లో ఏర్పాట్లు



ఈ సందర్భంగా ఆంధ్రా రెస్టు హౌస్‌లో సుమారు 450 మందికి వసతి కల్పించేలాగా బృహత్తర ప్రయత్నం చేస్తున్నట్లు కార్యదర్శి శ్రీ వై.యస్. రావు తెలిపారు.

**వాలంటీర్లు:** ఈ ప్రత్యేక వేడుకలో భాగస్వాములయ్యేలా కనీసం 8 మంది (4 పు / 4 స్త్రీ) ఉత్సాహవంతులైన వాలంటీర్లు తమ వివరాలు పంపవల్సిందిగా శ్రీ రావు కోరుతున్నారు.

**ఉచిత రవాణా సౌకర్యం:** ఆంధ్రా రెస్టు హౌస్‌లో బస చేసే సీనియర్ సిటిజన్లు సౌలభ్యం కోసం ఉచిత రవాణా సౌకర్యం రెస్టు హౌసు నుండి వేదిక ప్రాంగణం వరకు ఏర్పాటు చేసామన్నారు.

**జీవిత సభ్యత్వం:** చివరిగా, ఆంధ్రా రెస్టు హౌసు అభివృద్ధికై జీవిత సభ్యత్వం (రూ. 25,000), పోషకులు (రూ. 5,000) చెల్లించి, ప్రోత్సహించాలని శ్రీ రావు (09848111671 / 09011751910) కోరారు. రెస్టు హౌసు ప్రారంభంలో కేవలం 50 మందికి మాత్రమే బస ఏర్పాటు చేస్తే నేడు గరిష్ఠంగా 450 మందికి వసతి సౌకర్యం కల్పించే స్థాయికి ఎదిగామని గమనించాలన్నారు శ్రీ వై. యస్ రావు.





## సంపాదకీయం

# ప్రవచన పఠనం

ఈ సృష్టిలో గల దాదాపు ప్రతి అంశంపై మెహెర్‌బాబా
చాలా స్పష్టంగా తన సందేశాన్ని ఇచ్చారు.
మెహెర్‌బాబా ప్రవచనాలు చాలా సులభంగా, సున్నితంగా,
నిత్య జీవితంలో ఆలోచింపజేసేవిగా వున్నాయి.
ఈ విషయం బాబా భక్తులందరికీ తెలుసు.
మనలో చాలామంది **"ధ్యానం" - మెడిటేషన్** గురించి బాగా ఆలోచిస్తారు.
నిత్యం ధ్యానం చేసేవారు ఎందరో వున్నారు.
ధ్యానం గురించి మెహెర్‌బాబా ఇచ్చిన విశ్లేషనాత్మక ప్రవచనాన్ని
ఈ సంచికలో దయచేసి పరిశీలించండి.
మెహెర్‌బాబా ఇచ్చిన ప్రవచనాలను ఇంగ్లీషులో
**DISCOURSES BY MEHER BABA**
పేరిట గ్రంధస్తం చేశారు.
ఈ గ్రంధానికి తెలుగు, ఇతర భాషల్లో అనువాదాలు కూడా లభిస్తున్నాయి.
హైదరాబాద్‌లోని జూబ్లి బాబాసెంటర్ వారు
ప్రతినెలా మూడవ ఆదివారం మెహెర్‌బాబా వారి డిస్కోర్సెస్‌లోని
ఒక అంశంపై చర్చా వేదిక ఏర్పాటు చేశారు.
ఆయా చర్చాంశం పూర్తయ్యాక శ్రోతల ప్రశ్నలకు జవాబులూ
అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.
**ఇదొక మంచి ప్రయత్నం.**
తెలుగునాట గల అన్ని మెహెర్‌బాబా సెంటర్లు ఈ విధానాన్ని
అనుసరించాల్సిన సమయమిది.
నెలలో ఒకమారు కొంత సమయాన్ని మెహెర్‌బాబా ప్రవచనాలలో
ఏదైనా ఒక అంశంపై కూలంకుషంగా చర్చించుకుని,
ప్రవచన సారాన్ని ఆకళింపజేసుకోవాలనుకోవడం ఉభయకుశలోపరి.
మెహెర్‌బాబా ప్రవచనాలపై సాధికారికంగా ప్రసంగించగల స్థానిక బాబా ప్రేమికులు,
ఆధ్యాత్మికంగా అందెవేసిన వారినెవరిరైనా ఆహ్వానించడమూ సబబు.
**మెహెర్‌బాబా ప్రవచనాలు ఆధ్యాత్మిక ఉన్నతికి దిక్సూచీ అని గమనించాలి.**

# ఆధ్యాత్మిక మార్గంలో ప్రేమ-సేవ ప్రధానం



ఆధ్యాత్మికతకు చిహ్నం 'ధ్యానం' (Meditation) అని చాలామంది భావిస్తారు.

ప్రతిరోజూ ఉదయాన్నే కొన్ని క్షణాలు తాము ధ్యానం చేస్తానని కొందరు గర్వంగా చెబుతారు.

అలా కళ్ళు మూసుకోవడానికి కూడా మాకు కొన్ని క్షణాలు టైం దొరకడంలేదనేవారూ మనకు తరచు తారసపడతారు.

మెడిటేషన్‌కి అత్యంత శ్రద్ధ, ప్రాధాన్యత ఇచ్చేవారికేమీ కొదవలేదన్నది సుస్పష్టం.

కానీ, ధ్యానం ఆవశ్యకత ఏపాటిదో అవతార్ మెహెర్‌బాబా తన భక్తులకు పలు సందర్భాలలో చాలా స్పష్టంగా వివరించారు.

మెహెర్‌బాబా మెడిటేషన్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వద్దన్నారు. మానవ జీవిత లక్ష్యం భగవంతునితో ఐక్యం కావడమనుకుంటే., అందుకు మెడిటేషన్ ఏమాత్రం ఉపయోగపడదు సరికదా, అడ్డుగా నిలుస్తుందని మెహెర్‌బాబా స్పష్టం చేశారు.

భగవంతుడిని చేరుకోవడానికి 'ప్రేమ' అలవరుచుకోమన్నారు బాబా.

**" Love is not derived from meditation.**
**It has nothing to do with it.**
**Love is the grace of God".**
**One in many have it, and it is all - sufficient.**
**Love does not depend on anything but itself.**
**Love without meditation is enough-**
**Meditation without love is not.**
**That is why Sadgurus or Perfect Masters do not set meditation for their desciples as a necessary routine".**

ఇలా మెహెర్‌బాబా ధ్యానం గురించి చాలా మందిలో వున్న అనేక అనుమానాలు పటాపంచలయ్యేలా వివరించారు. ధ్యానానికి సంబంధించి మెహెర్‌బాబా ప్రవచనం ఇలా వుంది. దయచేసి పరిశీలించండి. **...ఎడిటర్.**





## మెహెర్‌బాబా

మన దేశంలో **'ధ్యానం'** నేర్పే శిక్షణా తరగతులు అనేక సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఆ సంస్థలు ఒక్కొక్కరు ఒక్కో విధానాన్ని అవలంబిస్తున్నారు.

విధానం ఏదైనా, కళ్ళు మూసుకుని ధ్యానం చేయడం వల్ల క్రమేణా ఆ ధ్యానం చేసేవారికి కొన్ని అనుభవాలు అంటే, తెల్లని కాంతి రేఖలు కనిపించడం, కొన్ని రూపాలు సప్త వర్ణాలు దర్శించుతారు.

ఇదొక రకమైన పూజా విధానమనే చెప్పాలి.

భగవదైక్యం ఆశించేవారికి ఈ విధానం ఒక అడ్డుగోడలా నిలుస్తుంది కానీ, ఏ మాత్రం ఆధ్యాత్మిక ప్రగతికి ఉపయోగపడదు.

భగవంతుడిని నేరుగా చేరుకోవాలంటే **"ప్రేమ మార్గం"** చాలా గొప్పది.

ధ్యానం అభ్యసించడం వల్ల క్రమేణా ప్రేమ ఉద్భవించదు.

అసలు ధ్యానానికి – ప్రేమకు ఎలాంటి సంబంధం లేదు.

ప్రేమ – భగవంతుని కృప.

ఇది అందరికీ అంగడిలో దొరికే వస్తువు కాదు.

భగవంతుని కృప వల్ల కొన్ని వేలమందిలో ఏ ఒక్కనికో లభిస్తుంది.

ప్రేమ దేని మీదా ఆధారపడదు.

మెహెర్‌బాబా మరో చక్కని సందేశం ఇచ్చారు.

అదేమంటే,

ధ్యానం చేయలేకపోయినా ప్రేమతో ప్రవర్తించగల్గితే మేలు కల్గుతుందన్నారు.

కానీ, ప్రేమ లేకుండా నిత్యం ధ్యానం ఎన్ని గంటలు చేసినా వృధా అని అన్నారు.

**అందుచేతనే సద్గురువులు తన శిష్యులకు ధ్యానం చేయడం తప్పనిసరని ఎన్నడూ సూచించరు: సరికదా – 'ప్రేమ – నిస్వార్ధ సేవ' అలవరచుకోమని చెప్తారు.**

ఆధ్యాత్మిక గురువులు కొందరు వారు తమ లక్ష్యం చేరుకోలేకపోయినా, వారి శిష్యులను ఆధ్యాత్మిక మార్గంలో భగవన్నామం స్మరిస్తూ, ధ్యానం చేస్తుండమని సూచిస్తారు.

ఇదేమంత ప్రయోజనకారి కాదు అని మెహెర్‌బాబా సుస్పష్టం చేశారు.

**"ప్రేమ – నిస్వార్ధ సేవ" (LOVE AND SELFLESS SERVICE)** అలవరుచుకోమన్నారు. భగవన్మార్గంలో భగవంతుని చేరడానికి ఇది సరైన మార్గమని బాబా పేర్కొన్నారు.

**ఏరుచ్:** మెహెర్‌బాబా మండలి సభ్యుడైన ఏరుచ్ జెస్సావాలా ఈ విషయమై ప్రస్తావిస్తూ, మునులు, ఋషులుండే కాలంలో మానవులను ధ్యానం చేయమని సూచించారు. ఎందుకయ్యా అంటే ధ్యానంలో వుంటూ నిన్ను నీవు మరచిపోవడానికి వీలవుతుందన్నారు ఏరుచ్.

కానీ, నేటి సమాజంలో ఆనాటి ప్రశాంతత, చక్కని అనువైన వాతావరణమే లేదు. రెండు క్షణాలు మౌనంగా ధ్యానం చేసుకునే నిశ్శబ్ద వాతావరణం కనుమరుగైంది. రణగొణ ధ్వనుల మధ్య మనమున్నాం. ఈ వాతావరణంలో ఏకాగ్రత సాధ్యపడదు.

అందుకే ఈ అవతార కాలంలో మెహెర్‌బాబా నిన్ను నీవు మరచిపోయేందుకు, నీవుగా ఏదో ఒక పనిలో నిమగ్నం కావాలని సూచించారు. నిన్ను నీవు మరచిపోవడం ద్వారా భగవంతుడైన మెహెర్‌బాబాను నిరంతరం గుర్తుంచుకోగల్గుతావన్నారు. నీ వెంతగా నీ గురించి మరిచిపోగలవో – అంతగా భగవంతుని స్మరణలో గడపగలవని బాబా సూచించారని చెప్పారు.

క్రమేణా నిన్ను నీవు సంపూర్ణంగా మరచిపోవాలంటే, నీ గురించి, నీ స్వార్థం గురించి ఆలోచించకుండా, పలువురికి నీవు ఏ విధంగా ఉపయోగపడలగవో ఆలోచించమన్నారు.

అవసరంలో ఉన్నవారిని ఆదుకునేలా, నిస్వార్థంగా వారికి నీ సేవలు అందజేయి.

క్రమేణా నీ గురించి, నీ అవసరాలు, నీ కోరికల గురించి ఆలోచించడం తగ్గి, ఇతరుల మేలుకోసం నీ సమయాన్ని వెచ్చించడం ద్వారా వారి కోసం ఆలోచించడం ద్వారా నీవు భగవంతుడిని – బాబాని అధికంగా స్మరించినట్లౌతుందని ఏరుచ్ చెప్పారు.

## ఇదే మొదటిసారి

మరో విషయం ప్రస్తావిస్తూ ఏరుచ్, 1956 నాటి సంఘటనొకదాన్ని వివరించారు.

"ఆ రోజుల్లో మేం ఆరుగురం బాబాతో మహారాష్ట్రలోని సతారాలో వున్నాం.

ఆ ఏడాదిలోనే సతారాలో బాబాకు కారు ఆక్సిడెంట్ జరిగింది. కానీ, నేను చెబుతున్న సమయానికి ఇంకా ఆ ప్రమాదం జరగలేదు. ఓ రోజు రాత్రి బాబా మమ్ములందర్నీ ఉద్దేశించి మీరందరూ ఈ రోజు ధ్యానం చేయమని ఆదేశించారు.

నాకు గుర్తెరిగి బాబా ధ్యానం ఎలా చేయాలో ఎన్నడూ చెప్పలేదు. సరికదా, అదొక వృధా ప్రయాస అని నిరుత్సాహపరిచారు. అంతేకాదు నేను బాబాతో ఉండగా 'ధ్యానం' చేయమని చెప్పిందీ – ఇదే మొదటిది – ఆఖరిదీను.

ఇంతకీ బాబా ఏం చెప్పారంటే, నేను మొదటిసారి చప్పట్లు కొట్టినప్పుడు దూరంగా వెళ్ళి మీకిష్టమైన చోట ఏకాంతంగా కూర్చోండి. ఆ తర్వాత కళ్ళు మూసుకుని ఏకాగ్రతతో ఒకే ఒక అంశంపై ఆలోచించండి. అదేమంటే – భగవంతుడు ఉన్నాడు. మరి భగవంతుడు ఉంటే ఆయన్ని ఎలా దర్శించుకోవాలి? భగవంతుడు అన్నింటా ఉన్నాడు. భగవంతుడు





గొప్ప ప్రకాశవంతంగా, కాంతివంతంగా వున్నాడు. కాంతివంతంగా అంటే మనం చూసే సూర్యకిరణాలు కాదు. ఒక కోటి సూర్యకాంతి పుంజంతో ప్రకాశవంతంగా వున్న ఆ దేవదేవుడిని దర్శించండి. మీరు కళ్ళు మూసుకుని ఈ విధంగానే ఆలోచించండి. మీరు కళ్ళు మూసుకుని ప్రకాశవంతమైన ఆ భగవంతుని ఛాయలో సేదతీరండని బాబా అన్నారు.

ఇదే ధ్యానం అంటే అని బాబా అన్నారు. అలా వెళ్ళి కూర్చోండి. నేను మరలా రెండవసారి చప్పట్లు కొడితే, ఉన్నఫళంగా నా దగ్గరకు లేచి రండి అన్నారు బాబా.

మేం అలావెళ్ళి, భగవంతుడిని స్మరించుకుంటూ, ఆ ప్రకాశవంతమైన, ఆ తెల్లని కాంతి పుంజంలో ఓలలాడటం మొదలయ్యిందో లేదో బాబా కొట్టిన చప్పట్లు వినపడ్డాయి. ఆ తర్వాత మేం బాబా దగ్గరకు వెనక్కి వెళ్ళిపోయాం. అలా నా జీవితకాలంలో తొలిసారిగా బాబా మాచేత ధ్యానం చేయించారు. ఆ తర్వాత ఎన్నడూ ధ్యానం గురించి ప్రస్తావించలేదని ఏరుచ్ బాబాతో తన జ్ఞాపకాలు వివరించారు".

## బాబా – బాబా – బాబా

ఈ అంశంపైన ప్రసంగిస్తూ ఏరుచ్ మరో సంఘటన వివరించారు.

బాబా నామాన్ని – ఓ! **బాబా – బాబా – బాబా** అని గట్టిగానే స్మరించండి.

క్రమేణా చిన్నగా, మృదువుగా స్మరిస్తూ బాబావారి దివ్యరూపం మన కళ్ళెదుట కనిపించేదాకా – మన గుండెచప్పుడు కూడా **లబ్ – డబ్** అని కాకుండా **బాబా – బాబా – బాబా** అని ఉచ్ఛరిస్తున్నట్లు బాబా నామాన్ని మౌనంగానే స్మరించండని ఆయన సూచించారు.

బాబా మండలి సభ్యుడైన కైకోబాద్ బాబా నామాన్ని రోజులో కొన్ని వేల సార్లు స్మరించేవాడని ఏరుచ్ గుర్తుచేశారు.

బాబా నవజీవనం గడిపే సమయంలో కైకోబాద్ కూడా మా అందరితో పాల్గొన్నాడు.

నవజీవన సమయంలో మెహెర్‌బాబాని భగవంతునిగా ఆరాధించ రాదు కదా!

బాబాను కూడా తమ తోటి సోదరుడిగానే భావించాలి.

కాగా, బాబా కూడా తన నామం స్మరించవద్దు. తక్షణం ఆపివేయమని నవజీవన సమయంలో కైకోబాద్‌ని ఆదేశించారు.

ఐనప్పటికీ తన నామం స్మరిస్తున్న కైకోబాద్‌ని చూసి బాబా కోప్పడ్డారు.

"నీ నామస్మరణ నాకు తెలియకుండానే నా శ్వాసలాగా, నా ప్రమేయం లేకుండానే జరిగిపోతుందని కైకోబాద్ బాబాతో అన్నాడు. ఐనప్పటికీ నవజీవన నియమావళి ప్రకారం తన నామస్మరణ తక్షణం ఆపివేయాలని బాబా కైకోబాద్‌ను ఆదేశించారు.

బాబా భక్తులందరికీ కైకోబాద్ ఆదర్శం కావాలన్నారు ఏరుచ్.

## మెహెర్‌బాబా:

ఓ సందర్భంలో, ఒక పాశ్చాత్య భక్తుడు బాబాతో – ధ్యానం చేయాలంటే మనస్సును ఎంతో ఒత్తిడిపెట్టి నియంత్రించాలి కదా ! అలా ఒత్తిడిచేస్తే మనస్సు సత్యశోధన ఎలా చేయగల్గుతుంది? కాబట్టి ధ్యానం చేయడం సబబా? అని అడిగాడు. ఇందుకు బాబా జవాబిస్తూ , ధ్యానం కంటే నేను **'ప్రేమ – సేవ'** అనే అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు.

*** I attach more importance to LOVE & WORK than meditation.**

(*My Master and His Teaching. by C.D. Deshmukh, M.A., Ph. D).

బాబా ఇంకా ఇలా అన్నారు. నీవు ఎవరినైనా ప్రేమిస్తుంటే, నీకు తెలియకుండానే, నీ ప్రమేయం లేకుండా నీవా వ్యక్తి గురించే ప్రతిక్షణం ఆలోచిస్తావ్ కదా అన్నారు.

అలాంటిది ధ్యానంలో నీ మనస్సును నియంత్రించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

ఈ సమాధానంతో తృప్తి చెందిన ఆ భక్తుడు తిరిగి,

బాబా... నిన్ను ఏవిధంగా మా జీవితాంతం ప్రేమించాలి అని అడిగాడు.

అందుకు జవాబుగా – మీరు మీతోటివారినెవరిని ప్రేమించినా,

ఆ ప్రేమ నాకే చెందుతుంది.

నేను అందరిలో వున్నాను కదా! అని బాబా సమాధానమిచ్చారు.

❀ ❀ ❀

మరో సందర్భంలో ఒక పాశ్యాత్య బాబా ప్రేమికుడు కాళ్ళు ముడుచుకుని నేలపై కూర్చోవడానికి నానా అవస్థలు పడుతూ, నేలపై కూర్చునే ధ్యాన ముద్రలో వుండాలా అని అడిగితే! – అలాంటిదేమీ లేదు. మీకు ఏ రకంగా సుఖం అనిపిస్తే ఆ విధంగా కూర్చోవచ్చని సలహా ఇచ్చారు.

ధ్యానం చేసేవారు చాలా ప్రశాంతంగా వుండాలి.

మనస్సు నిశ్చలంగా వుండాలి.

మనస్సు నిశ్చలంగా వుంటే – నిద్ర ముంచుకొచ్చే ప్రమాదం కూడా వుంది.

తూకం వస్తుంది. మనస్సుని నిలకడచేసి – ఏకాగ్రతతో – దృష్టి సారించండని సూచిస్తూనే,

చిరునవ్వుతో.... మిమ్మల్ని ఆ దేశం నుండి ఇక్కడకు రప్పించింది

ఇండియాలో వున్న పర్యాటక ప్రదేశాలు చూపడానికి కాదు సుమీ....

అని చమత్కరించారు ప్రేమావతారుడు.

❀





**గు.ప్లీ.కృ** గత సంచిక తరువాయి



# గుస్తాద్ జీ

**ఆంగ్ల మూలం: TEARS OF JOY**

**శ్రీ అన్నా ఖండాలే,**
**మెహెరాబాద్.**

**తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్.**

### గుస్తాద్‌జీ – బుర్రా బాబా

ఆ రోజుల్లో గుస్తాద్‌జీతో పాటు బుర్రా బాబా అనే వ్యక్తి ఒకడు షిరిడి సాయిబాబా సంస్థానంలో వున్నాడు. సాయిబాబా అతనికి ప్రతిరోజూ ఎలా లేదన్నా నూరు రూపాయలు ఇచ్చేవాడు. దాంతో బుర్రా బాబా చాలా సంతోషంగా, హాయిగా జీవితం గడిపేవాడు. బుర్రా బాబా కుటుంబం కూడా చాలా పెద్దది.

అదే సాయి సంస్థానంలో వున్న గుస్తాద్‌జీ విషయానికొస్తే తినడానికి కూడా తిండిలేక బక్కచిక్కిపోయాడు. చేతిలో దమ్మిడీ ఉండదు. ఒంటిమీద బట్టలు చీకిపోయి, చిరిగిపోయి, కడు దైనస్థితిలో వున్నాడు. రాత్రిపూట చలికి తట్టుకోవడానికి దుప్పటి కూడా లేదు.

ఐతే, ఇదంతా ఒక దైవీ ప్రణాళిక ద్వారానే జరుగుతుంది. సాధారణ విషయాలతో గుస్తాద్‌జీ లాభించకపోయినా, ఆధ్యాత్మిక పథంలో ఎంతగానో ముందంజలో వున్నాడు. ఆధ్యాత్మిక పథగాములకు ఇది చాలా సహజమే మరి!!

### ఉపాసనీ మహారాజ్‌తో గుస్తాద్‌జీ:

గుస్తాద్‌జీ షిరిడీ సాయిబాబా భౌతిక శరీర త్యాగం చేసేదాకా షిరిడీలోనే, సాయి సన్నిధిలోనే గడిపాడు. 1918 అక్టోబరు 15న సాయిబాబా దేహత్యాగం చేశారు. ఆ తర్వాత గుస్తాద్‌జీ సాకోరి వెళ్ళి ఉపాసనీ మహారాజ్ ఆశ్రమంలో చాలాకాలం గడిపాడు. మహారాజ్ ఆశ్రమంలో కూడా గుస్తాద్‌జీ అనేక కష్టాలు ఎదుర్కొన్నాడు. ఒకసారి మహారాజ్ తీవ్రమైన కోపంతో చేతిలో వున్న పెద్ద వెదుర కర్రతో గుస్తాద్‌జీని

చితకబాదాడు. వెదురు కర్ర విరిగిపోయేదాకా గుస్తాద్‌జీ ఒంటి నుండి రక్తం కారేదాకా మహారాజ్ చావగొట్టాడు.

1918 డిశంబరు నెలలో మహారాజ్ గుస్తాద్‌జీని మెహెర్‌బాబా దగ్గరకు వెళ్ళమని ఆదేశించారు. ఆ సమయంలో మెహెర్‌బాబా కూడా పూనేలో గుస్తాద్‌జీకి ఏదో ఒక చిన్న ఉద్యోగం ఏర్పాటుచేశానని ఉత్తరం రాశారు.

భగవంతుని ఎడల గల నమ్మకం, ప్రేమతో ఎలాంటి కష్టాలు ఎదురైనా, వాటన్నింటినీ ఓర్పుతో అనుభవించాలి. మరొక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవల్సిందేమంటే – నిజాయితీగా వుండాలి. భగవంతుడు ప్రతిదానిలో, ప్రతి ఒక్కనిలోనూ వున్నాడు. భగవంతునికి ప్రతి ఒక్కటీ తెలుసు. కాబట్టి, ఆయన ఇచ్ఛకు అన్నీ వదిలిపెట్టి అంతా ఈశ్వరేచ్ఛ అని గ్రహించాలని, మెహెర్‌బాబా ఈ విషయంలో పేర్కొన్నారు.

## మేర్వాన్ (మెహెర్‌బాబా) తో గుస్తాద్‌జీ:

అది 1918 డిశంబరు ప్రాంతం. ఆ రోజుల్లో మెహెర్‌బాబాను మేర్వాన్ అని పిలిచేవారు. ఉపాసనీ మహారాజ్ గుస్తాద్‌జీని మేర్వాన్ దగ్గరకు పంపుతూ మేర్వాన్ పట్ల అత్యంత విధేయతగా వుండు. ఎట్టి పరిస్థితుల్లోనూ అతడిని వదిలిపెట్టొదు అని ఆదేశించారు.

ఆ మాదిరిగా పూనే నగరంలో వున్న మేర్వాన్ దగ్గరకు గుస్తాద్‌జీ వచ్చాడు. ప్రతిరోజూ ఉదయాన్నే దగ్గర్లో వున్న గుడిలో పూజలు, ప్రార్థనలు, దేవుడికి ఆరతి ఇచ్చేవాడు. ఐతే గుస్తాద్‌జీ ఉండటానికి వసతి లేకుండింది. పూనేలోని ప్రధాన రహదారికి ఒక ప్రక్కగా వున్న పెద్ద వేపచెట్టు క్రింద బాబాజాన్ నివాసముండేది. గుస్తాద్‌జీని రాత్రిళ్ళు బాబాజాన్‌తో పాటు వుండమని మేర్వాన్ సలహా ఇచ్చాడు.

బాబాజాన్‌కు సేవలు చేసుకుంటూ గుస్తాద్‌జీ కాలం గడిపాడు. బాబాజాన్ వయస్సురీత్యా ముదసలి కావడంతో, రాత్రిళ్ళు ఆమె ఎక్కువగా నిద్రపోయేది కాదు. ప్రతి క్షణం అది కావాలి – ఇది కావాలి అంటూ ఏదో ఒకటి అడుగుతుండటంతో గుస్తాద్‌జీకి రాత్రిళ్ళు కంటిపై కునుకుండేది కాదు. పైపెచ్చు డిశంబరు – జనవరి నెలల్లో రాత్రిళ్ళు చలి తీవ్రంగా వుండేది. ఆ చలిని తట్టుకోవడానికై మేర్వాన్ ఉండే ప్రాంతం నుండి నెత్తి మీద కట్టెలు తెచ్చుకుని చలిమంట కాచుకునేవాళ్ళు. దాంతో గుస్తాద్‌జీకి – బాబాజాన్‌కి కొంత ఊరట లభించేది.

బాబాజాన్ నివాస ప్రాంతం, ఆ చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉండేది కాదు. దాంతో ఇంతకన్నా మంచి ప్రదేశంలో ఆమె నివాసం ఉంటే బాగుంటుంది కదా! అని గుస్తాద్‌జీ మేర్వాన్‌కు సలహా ఇచ్చాడు. మేర్వాన్ అందుకు సరే అన్నారు. ఒక చెక్క మంచానొకదాన్ని ఏర్పాటుచేద్దాం అని మేర్వాన్ అన్నాడు. అయితే, ఇందుకోసం ముందుగా బాబాజాన్ అనుమతి తీసుకోమన్నారు.





గుస్తాద్‌జీ ఈ విషయాలన్నింటినీ బాబాజాన్‌తో చెప్పేసరికి, ఆమె అన్యమనస్కంగానే – ఊ! సరేనంది. ఆ తర్వాత మేర్వాన్ ఆమె కోసం ఒక ప్రత్యేక చెక్క మంచం ఏర్పాటు చేశాడు.

ఇంకొన్ని రోజులు పోయాక గుస్తాద్‌జీ మేర్వాన్‌కి మరో సలహా ఇచ్చాడు. అదేమంటే, ఆ చెక్కబల్ల మీద ఓ మెత్తని పరుపు ఏర్పాటు చేస్తే ఆ ముసలావిడ మరింత సంతోషిస్తుంది – సుఖపడుతుంది కదా అన్నాడు. అందుక్కూడా మేర్వాన్ సరేనంటూ, ఎందుకైనా మంచిది ఈ విషయంలో కూడా అమ్మ అనుమతి ముందుగా తీసుకోమని మేర్వాన్ చెప్పాడు. గుస్తాద్‌జీ పరుపు మాట చెప్పగానే బాబాజాన్ వెంటనే అంగీకరించింది.

కానీ, ఆమె ఒక షరతు విధించింది.

అదేమంటే, తానెక్కడికి వెళితే అక్కడకల్లా ఆ పరుపును గుస్తాద్‌జీ తన చేతబట్టుకు రావాలంది. అందుకు సరేనంటూ, అదెంత పనిలే అన్నాడు.

మేర్వాన్ వెంటనే మెత్తని పరుపునొకదాన్ని ఏర్పాటుచేశారు.

ఆ పరుపు వచ్చిన వేళా విశేషం ఏమో అన్నట్లు, ఆ రోజు రాత్రి పెద్ద వర్షం భోరున కురిసింది. తక్షణం బాబాజాన్ తనుండే ప్రదేశం కన్నా మంచి ప్రాంతాన్ని వెదుక్కుంటూ పూనే నగరమంతా ఆ రాత్రిపూట వానలో తడుసుకుంటూ తిరిగింది. ఆమెకిచ్చిన మాట ప్రకారం ఆ పరుపు చుట్టను నెత్తిమీద పెట్టుకుని, బాబాజాన్ వెనకాల గుస్తాద్‌జీ కూడా తిరిగాడు. వాన నీటికి పరుపు పూర్తిగా తడిసిపోయింది. తడిసిన పరుపు బరువు ఎక్కువై, దాన్ని మోయలేక నానా బాధలు పడ్డాడు గుస్తాద్‌జీ. ఇది చాలదన్నట్లు ఆ రాత్రిపూట వానలో తడుసుకుంటూ బాబాజాన్ చాలాసేపు తిరిగింది. ఒక సమయంలో ఆ పరుపు బరువు భరించలేక రోడ్డుపై పారవేసి, గుస్తాద్‌జీ ఊపిరి పీలుకున్నాడు.

గుస్తాద్‌జీ సోదరుని పేరు ఆర్దేషిర్ ఎన్. హన్సోటియా. ఇతడినే 'స్లాంసన్' అని కూడా పిలుస్తారు. స్లాంసన్ కూడా తన అన్నగారితో కల్సి బాబా శిష్యగణంలో చేరాడు.

ఈ సమయంలో పప్పు, అన్నం కొద్దిపాటిగా తినమని బాబా గుస్తాద్‌జీని ఆదేశించారు.

గుస్తాద్‌జీ అప్పటికే ఒక ఎముకల గూడులాగా, బక్కచిక్కిపోయి వున్నాడు. అంతక్రితం సాయిబాబా ఆశ్రమంలో, సాకోరీలోని మహారాజ్ ఆశ్రమాలలో వుండే రోజుల్లో ఎక్కువ పాలు ఉపవాసమే వున్నాడు గుస్తాద్‌జీ.

మేర్వాన్ దగ్గరకొచ్చాక కడుపారా భోజనం చేయమని ఎన్నిసార్లు చెప్పినా, గుస్తాద్‌జీకి తన దేహాన్ని, తన ఆరోగ్యాన్ని చూసుకోవడంలో కంటే భగవంతునికి పూజలు, ఆరతి ఇవ్వడానికే అధిక ప్రాధాన్యత ఇచ్చేవాడు.

మేర్వాన్ ఎన్నిసార్లు కడుపు నిండా భోజనం చేయాలని ఆదేశించినా – గుస్తాద్‌జీ తన మానాన తానుండేవాడు.

ఈ విషయంలో మెహెర్‌బాబాకు చాలాసార్లు తీవ్ర కోపం కూడా వచ్చింది.

## ఆయనొక ఫకీరు

గుస్తాద్‌జీ ఒక నిజమైన ఫకీరు. మెహెర్‌బాబానే స్వయంగా ఆయనొక ఫకీరు అని వర్ణించారు. మేర్వాన్‌గా ఆ రోజుల్లో మెహెర్‌బాబా తన మేనత్త దౌలామాయి ఇంటికి తరచు వెళ్ళేవారు. మేర్వాన్‌తో కల్సి అలా దౌలామాయి ఇంటికి వెళ్ళడానికి గుస్తాద్‌జీ ఇష్టపడేవాడు కాదు. ఎందుకంటే, ఆమె ఇంటికి వెళ్ళిన దగ్గర్నుంచి సరిగ్గా తినడంలేదని, ఆరోగ్యం పాడైపోతుందనీ, బాగా తినాలని చెప్పి బలవంతంగా ఆమె అనేక తినుబండారాలు గుస్తాద్‌జీ చేత తినిపించేది. అందుచేత మేర్వాన్‌తో కల్సి వారింటికి వెళ్ళడానికి గుస్తాద్‌జీ ఇష్టపడేవాడు కాదు. తిండి విషయంలోనే కాదు. ఒంటిమీద దుస్తులు, వస్త్రధారణలోనూ గుస్తాద్‌జీ శ్రద్ధ చూపేవాడు కాదు. ఓ చిరిగిపోయిన చొక్కామీద వెలిసిన కోటు ధరించేవాడు. పంట్లాం కూడా చాలా భాగం అతుకుల బొంతలాగా ఉండేది.

ఆ రోజుల్లో ఒక గదిలో ఉపాసనీ మహారాజ్ చిత్రపటాన్ని ఉంచి, ఆ గదిని ఓ దేవాలయంలా ఆరాధించేవారు. మేర్వాన్ తెల్లవారుఝామున 5 గంటలకు మహారాజ్ చిత్రపటానికి ఆరతి ఆలాపించేవాడు.

1919లో గుస్తాద్‌జీ, అతని సోదరుడు స్లాంసన్, నెర్వస్ మరిఇతరులు కొందరు కల్సి పూనేలో పగటిపూట కల్లు దుకాణం నడిపేవారు.

1921వ సంవత్సరం చివరి భాగంలో ఉపాసనీ మహారాజ్ గుస్తాద్‌జీని సాకోరీకి పిలిపించారు. ఆ సమయంలో మెహెర్‌బాబా కూడా మహారాజ్ చెంతనే ఉన్నారు.

ఈ సమయంలోనే గుస్తాద్‌జీతో మహారాజ్ తన సందేశంగా, మేర్వాన్ సర్వశక్తిమంతుడయ్యాడు. ఇకపై నీవు అతడిని అనుసరించు అని మహారాజ్ స్పష్టం చేశారు. (I have made Merwan perfect. From now on, hold on to Him**).**

మరో సందర్భంలో మహారాజ్ నాకు సాయిబాబా ఇచ్చినదంతా నేను మేర్వాన్‌కు నేటితో దఖలు పరిచానని తన శిష్య బృందం అందరి ఎదుట ప్రకటించారు. యావత్తు విశ్వం బరువు బాధ్యతలన్నీ మేర్వాన్ భుజస్కందాలపై ఉన్నాయి. మేర్వాన్ సర్వశక్తిమంతుడని – ఉపాసనీ మహారాజ్ ప్రకటించారు. Merwan now has all that Sai Baba gave me. Everything has been trasffered to Him now... The whole burden is on His shoulders now!. He is now perfect.

## గుస్తాద్‌జీ చిత్రపటం:

1922 జనవరి 27 నుండి పూనేలోని ఫెర్గ్యుసన్ కాలేజి రోడ్డు ప్రక్కగా మెహెర్‌బాబా శిష్యుడైన సదాశివ పటేల్ నిర్మించిన చిన్న కుటీరాన్ని మెహెర్‌బాబా తన ఆశ్రమంగా ఎంచుకున్నారు. ఈ కుటీరంలో గోడకు గుస్తాద్‌జీ చిత్రపటాన్ని అలంకరించారు. ఆ పటానికి పూలదండ వేసేవారు.





అలా ఒకరోజు గుస్తాద్‌జీ చిత్రపటానికి పూలదండ వేస్తూ, గుస్తాద్‌జీని పూలతో అలంకరించడమంటే, మీరు నన్ను గౌరవించడమేనని బాబా అన్నారు. ఆ రకంగా గుస్తాద్‌జీని మెహెర్‌బాబా శిష్యులందరూ గౌరవించేలా బాబా సూచించారు.

## సాకోరీ పర్యటన:

1922లో ఒకసారి మెహెర్‌బాబా తన శిష్యులు కొందరితోపాటు గుస్తాద్‌జీ నేతృత్వంలో సాకోరీ మహారాజ్ ఆశ్రమానికి పంపారు. వారందరూ సాకోరీ ఆశ్రమంలో ఆరతి – ప్రార్థనలు, మహారాజ్ దర్శనం చేసుకున్నారు. భగవదైక్యం, దైవీ ప్రేమ, గురువు పట్ల విధేయత తదితర అంశాలపై మహారాజ్ ఆనాడు తన సందేశాన్ని ఇచ్చారు.

ఆ సమయంలోనే మీరు ఎటువంటి పరిస్థితుల్లో, ఎంతటి క్లిష్టపరిస్థితి, కష్టకాలం ఎదురైనా, మేర్వాన్ పాదాలు వదిలిపెట్టవద్దని **(Under any and circumustances through thick and thin, don't let go of Merwan's feet)** మహారాజ్ స్పష్టంగా ప్రకటించారు. ఆ మర్నాడు మహారాజ్ బాబా శిష్యులందరికీ టీ, బ్రెడ్ ఇచ్చారు.

ఆ దరిమిలా అందరూ మహారాజ్ దగ్గర శెలవు తీసుకుని బాబా దగ్గరకు బయల్దేరారు.

## గుస్తాద్‌జీ చొక్కా:

అహ్మద్‌నగర్‌లోని కైఖుస్రూ క్వార్టర్సులో గల గుల్మాయి గారి ఇంట్లో మెహెర్‌బాబా వున్నారు. అది అక్టోబరు నెల, 1922 వ సంవత్సరం. బాబా శిష్యుడైన మున్షీరహీం, ఒక ముస్లింల పండుగరోజున మెహెర్‌బాబాకు ఒక క్రొత్త 'కఫ్నీ' బహుకరించాడు.

ఆ కఫ్నీ ధరించిన మెహెర్‌బాబా ఎంతో గంభీరంగా అందంగా వున్నారు. ఆ సమయంలో చిరిగిపోయిన చొక్కా ధరించి వున్న గుస్తాద్‌జీని చూసి, బాబా గుల్మాయీని ఆ చిరిగిపోయిన చొక్కాను కుట్టివ్వమని ఆదేశించారు. అతని చిరిగిన చొక్కా కుట్టడం తన సేవ చేసినట్లేనన్నారు. తన సేవ చేయడమంటే ఏమిటో చాలామందికి తెలియదనీ బాబా గుల్మాయితో అన్నారు.

## మంజిల్–ఇ–మీంలో గుస్తాద్‌జీ సంవాదన:

మెహెర్‌బాబా ముంబాయిలోని మంజిల్–ఇ–మీంలో ఉంటున్న రోజులవి (అక్టోబరు 1922). గుస్తాద్‌జీ వేళకు భోజనం చేసేవాడు కాదు. కడుపారా తినేవాడు కాదు. చాలా నిర్లక్ష్యంగా ఉండేవాడని ముందుపేజీల్లో పాఠకులు గమనించారు కదా!!

ఈ విషయంలోనే మెహెర్‌బాబా గుస్తాద్‌జీతో కోపంగా – ఎందుకు సరిగ్గా తినడంలేదని ప్రశ్నిస్తూ – ఇది నాపట్ల అవిధేయతకు సంకేతం కాదా? అని ప్రశ్నించారు. నీవు చెప్పిందే నేను తు.చ. తప్పక పాటిస్తున్నాను. ఐతే, నీవు చెప్పినట్లు నేను ఉదయాన్నే 10 గంటలకు ఒక కప్పు ఆవునెయ్యి త్రాగడం వల్ల నాకు మరిక ఆకలి వుండటం లేదు.

అంతకుమించి మరేం లేదన్నట్లు గుస్తాద్‌జీ కూడా కోపంగానే బాబాకు జవాబిచ్చాడు.

దాంతో బాబా మరింత కోపంతో నేను చెప్పింది చెప్పినట్లు చేయి. అంతేకానీ, నీకు తోచినట్లు మాట్లాడొద్దన్నారు. గుస్తాద్‌జీ కూడా చిర్రెత్తిపోయాడు. నిన్ను సంతోషపెట్టాలని నీవేది చెబితే అదే చేస్తున్నాను. ఆ సంగతి నీకూ తెలుసు. నాకర్థంకానిది ఏమంటే, నాకస్సలు ఆకలి లేనప్పుడు, ఎలా తినమంటారని గుస్తాద్‌జీ రెట్టించిన గొంతుకతో జవాబిచ్చాడు. మీరు చెప్పినట్లుగా ఏడాపెడ తినేసి నేను మూలనపడితే ఇక్కడ మంజిల్-ఇ-మీం విషయాలు ఎవరు చూసుకుంటారన్నాడు.

దాంతో బాబాకు మరింత కోపం వచ్చింది. నీకంతవరకే అర్థమౌతుంది. ఏం చెబితే ఏం జరుగుతుందో, దాని పర్యావసానం ఏమిటో నాకు తెలియకపోతే, నేను సద్గురువునే కానన్నారు. అంతమాత్రం నీవు గ్రహించకపోతే, నీవు నా ఆశ్రమంలో ఉండటం వృధా అని బాబా గట్టిగానే కోపడ్డారు. ఉపాసనీ మహారాజ్ ఆదేశాల మేరకు, ఆయన నీ పట్ల విధేయతతో ఉండమని, నీవేది చెబితే అది చేయమన్నందుకే నేనిక్కడ ఉంటున్నాను. లేకుంటే ఇక్కడ ఒక్క క్షణం ఉండాల్సిన పన్లేదన్నట్లు గుస్తాద్‌జీ జవాబిచ్చాడు.

అదిగో! సరిగ్గా అదే, నేనేది చెబితే అది చేయకుండా, నీ ఇచ్ఛ మేరకు నేను నడుచుకోవాలన్నట్లు నీ ప్రవర్తన ఉందని బాబా హెచ్చరించారు. అదేకనుక నిజమయితే, నేను ఇక్కడ నీ దగ్గర ఉండేవాడిని కాదు. నిన్నే మా ఇంటికి తీసుకెళ్ళేవాడినన్నాడు గుస్తాద్‌జీ. నీవు నాకేదో పరీక్ష పెట్టాలనుకుంటున్నావేమో. అంత అవసరం ఏమీ లేదు. నేను ఇంతక్రితమే షిరిడీసాయి, సాకోరీ ఉపాసనీల చేతిలో ఎన్నో పరీక్షల్లో నెగ్గుకొచ్చాను. నీవేమైనా పరీక్షలు పెట్టాలనుకుంటే, ఇదిగో, ఈ క్రొత్తగావచ్చిన పిల్లకాయలకు పరీక్ష పెట్టుకోమని చిటపటమన్నాడు. నీ మాటలు నా హృదయాన్ని గాయపరిచాయన్నాడు.

దీంతో బాబా మెత్తబడ్డారు.

గుస్తాద్‌జీని దగ్గరకు తీసుకుని ప్రేమగా ఓదార్చారు. నిజానికి నీవు నాలోని మరో కోణం ( Actually you are My dark side) అని వర్ణించారు. నాతో నీకు అంత సన్నిహిత సంబంధం ఉందన్నారు. నీ పట్ల నా మాటలు నా చర్యలు అన్నీ ఎంతో అర్థవంతమైనవి. అవి ఎన్నటికీ నిష్ప్రయోజనంకావని వివరించారు. నేను మహారాజ్ ఆశ్రమంలో ఉండగా, నేను సంపూర్ణుడయ్యానని ప్రకటించాక కూడా మహారాజ్ నన్నొకనాడు – "అశుద్ధం" మధ్యలో కూర్చోమన్నాడు. నీకు పరీక్షపెట్టాలన్న ఆలోచన నాకు లేదు.

నేను చెప్పింది చెప్పినట్లు నూటికి నూరుశాతం పాటించమని మాత్రం అడుగుతున్నాను. అలా చేయడం వల్ల నా పనిలో నీవు నాకు సహాయం చేసినవాడవవుతావు. నేనుచేసే పనులు నీకు ఎన్నటికీ అర్థంకావు. నేను నీకు ఒక కప్పు విషం ఇచ్చినా, ఏమాత్రం అనుమానం లేకుండా త్రాగాలి. అలా చేయడం వల్ల నా విశ్వకార్యక్రమంలో నీవు





సహాయం చేసినవాడివవుతావు అని బాబా గుస్తాద్‌జీతో మృదువుగా అన్నారు.

ఆ దరిమిలా గుస్తాద్‌జీ మిన్నకున్నాడు. బాబా అతడిని నా dark side అని అభివర్ణించారు. మానవజీవిత లక్ష్యమైన భగవదైక్యానికి సిద్ధంగా గుస్తాద్‌జీ ఉన్నాడని, మాయ అనే తెరను తొలగించాల్సిన ఆవశ్యకతా క్షణాలు దరిదాపుల్లోనే వున్నాయన్న సూచికగా మెహెర్‌బాబా అలా అన్నారు. (**My dark side means Gustadji was fully prepared for God Realisation and the only thing that was needed now was to open the veil).**

## హెల్ప్ లైన్

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 తేదీలలో సికిందరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. **పత్రిక అందుటలో ఆలస్యమైతే** శ్రీ వి. ఆర్. కె. శాస్త్రి, హైదరాబాద్ (98492–42284), లేదా శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ వార్షిక, జీవిత సభ్యత్వం సక్రమంగా చెల్లించి సహకరించవల్సింది.**

## ముగియనున్న 'మెహెర్ ప్రభు' సీరియల్

**గత 8 సంవత్సరాలుగా 2005** జనవరి నుండి ధారావాహిక సీరియల్‌గా ప్రచురిస్తున్న **లార్డ్‌మెహెర్ (1925–1929)** మరో కొద్ది నెలల్లో ముగియనుంది. 2002 నుండి 2004 డిశంబరు దాకా లార్డ్ మెహెర్ (2వ వాల్యూం)ను సీరియల్‌గా ప్రచురించిన విషయం పాఠకులకు తెలుసు. కాగా, లార్డ్‌మెహెర్‌లోని తదుపరి పేజీల అనువాదం ఇకపై కూడా కొనసాగుతుంది. ఇంతకాలంగా ప్రచురించిన ఈ సీరియల్ మీ అమూల్య అభిప్రాయలను ఆహ్వానిస్తున్నాం. దయచేసి స్పందించగలరు. ....**ఎడిటర్.**

## శ్రీ పుచ్ఛకాయల మృతి



శ్రీ పుచ్ఛకాయల వీర్రాజు (79) మండపేట, తూర్పు గోదావరి జిల్లా ఆగస్టు 28న హైదరాబాద్‌లో కన్నుమూశారని ఆయన సన్నిహితులు తెలిపారు. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో వుండి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస వదిలారని, అంత్యక్రియలు స్వగ్రామం మండపేటలో నిర్వహించినట్లు వారు తెలిపారు.

క్రొత్త పుస్తకాలు..




# సర్వధర్మాన్ పరిత్యజ్య...

శ్రీ కేశవ్ నారాయణ్ నిగం హమీర్‌పూర్ జిల్లాకు చెందిన బాబా ప్రేమికుడు. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు శ్రీ కేశవ్ నారాయణ్ నిగం తన జీవిత చరిత్రను ఇంగ్లీషులో **మై లైఫ్ స్టోరీ విత్ అవతార్ మెహెర్‌బాబా** పేరుతో 1960వ దశకంలోనే గ్రంధస్తం చేశారు. ఆ రాసిన చిత్తు ప్రతిని ఆయన బాబాకు చూపించారు కూడా. ఇంగ్లీషులో వున్న ఈ పుస్తకాన్ని తెలుగులో **సర్వధర్మాన్ పరిత్యజ్య** శీర్షికతో మెహెర్‌బాబా పత్రిక తరపున ప్రచురించి 2012 జూన్‌లో విడుదల చేయడమైంది.

కేశవ్ నారాయణ్ నిగం తన జీవితాన్ని బాబా పాదాల చెంత అంకితం చేశారు.

శ్రీ నిగం గొప్ప మేధావి. ఆయన స్వాతంత్ర సమర యోధుడిగా జైలుశిక్ష అనుభవించాడు. హమీర్‌పూర్‌లో గొప్ప సంఘసేవకుడిగా, అడ్వకేటుగా, కీర్తిగడించాడు. రాష్ట్ర సమాచార శాఖ డైరక్టర్‌గా పనిచేశాడు. జిల్లా పరిషత్ బోర్డు సెక్రటరీగా నిజాయితీగా తన సేవలు అందజేశాడు. ఆ దరిమిలా మెహెర్‌బాబా ఆయన్ని ఒక అరుదైన లెటర్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌తో హమీర్‌పూర్ జిల్లాలో బాబా సేవలో తన కార్యకర్తగా నియమించి నెలకు జీతంగా రూ.350 చొప్పున ఇచ్చారు. ఆయన హిందీలో వెలువడుతున్న పుకార్ పత్రికకు సంస్థాపక సంపాదకుడు. ఆ నియామకం కూడా మెహెర్‌బాబానే స్వయంగా చేశారు. మెహెర్‌బాబా నవజీవనంలో ఉన్నప్పుడు ఆ కార్యక్రమంలో పాల్గొనలేకపోయానేనన్న వ్యధతో, అవతారుని దర్శనం లభించడంలేదేనన్న విరహంతో 40 పాదాల పద్యాలు **మెహెర్ చాలీసాను** రాసి ఆలాపిస్తూ గడిపారు. ఈ గీతాలను బాబావారు స్వయంగా 10 సార్లుకు పైగా కేశవ్‌జీని అడిగి పాడించుకున్నారు. తన హృదయాన్ని దోచిన గీతమాలిక **మెహెర్ చాలీసా** అని మెచ్చుకోలుగా బాబా కేశవ్‌జీని పలుమార్లు అభినందించారు.మేను పులకరింపజేసే అనేక వాస్తవ జీవిత సంఘటనలు ఈ రచనలో కనిపిస్తాయి. కేశవ్‌జీ తన జీవితంలో అనుభవించిన అనేక ఉద్ధాన పతనాలను ఆసాంతం చదివిన పాఠకులు ప్రతి పదంలో తమ కళ్ళలో నీళ్ళు చిప్పరిల్లాయని చెప్పారు. బాబా ప్రేమికులందరికీ కేశవ్‌జీ ఆదర్శం. ప్రతిఒక్కరూ తప్పక చదవాల్సిన గ్రంథం, ప్రతి ఇంటా ఉండాల్సిన పుస్తకం..**సర్వధర్మాన్ పరిత్యజ్య..**
**వెల..రూ. 50. ప్రాప్తిస్థానం..కేరాఫ్ ఎడిటర్, మెహెర్‌బాబా మాస పత్రిక.**








# మెహెర్ కిరణాలు

మెహెర్‌బాబా సందేశాలను క్రోడీకరించి “బీమ్స్ ఫ్రమ్ మెహెర్ బాబా” అనే గ్రంథంగా ఇంగ్లీషులో ముద్రించబడింది. బాబావారి ఆ సందేశాలను శ్రీ బాలగోపాల భాస్కరరాజు గారు తెలుగులో అనువదించారు. ఐతే ఈ ప్రయత్నాన్ని ఒక గ్రంథంగా ముద్రించి బాబా ప్రేమికులకు అందజేయాలన్న భాస్కరరాజు గారి కోరిక వారు బ్రతికుండగా కుదరలేదు. కాగా, సో॥ కె.వీరనాయుడు, తాడేపల్లిగూడెం బాబా సెంటర్ భాస్కరరాజు గారి కోరిక ప్రకారం ఇటీవల ఆ గ్రంధాన్ని ప్రచురించి మెహెరస్థాన్, కొవ్వూరులో అవిష్కరింపజేశారు. మెహెర్‌బాబా స్వయంగా చెప్పిన ఈ మెహెర్ కిరణాలు ప్రతి ఒక్కరూ తప్పక చదివితీరవల్సింది. ప్రతి ఇంటా వుండవల్సిన గ్రంథమిది. పుస్తకం ఖరీదు ఈ గ్రంథంలో ప్రచురించ లేదు. మరి ప్రతుల కోసం శ్రీ కె.వీరనాయుడు, 1-60-5, ఎఫ్.సి.ఐ. కాలనీ, 6వ లైను, తాడేపల్లిగూడెం, ప. గో.జిల్లాను సంప్రదించగలరు.

# చిన్ని సహాయం

బాబా పరివారంలో గల మాసపత్రికలను చదవాలనుకునే పేదవారికి సహాయంగా వారు కోరుకునే పత్రికను వార్షిక సభ్యత్వం చెల్లించి ఆయా ప్రేమికులకు పత్రిక పోస్టులో పంపే ఏర్పాటు చేయగలనని శ్రీ బి.క్రిష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మాసపత్రికలలో పాతవి కావల్సినవారికి పోస్టులో పంపగలమన్నారు. మరో విషయంగా, రాబోయే అమరతిధికి మెహెరాబాద్ వెళ్ళాలనుకునే ఇద్దరు వికలాంగ బాబా భక్తులకు రవాణా, ఇతర ఖర్చులకయ్యే ఖర్చును ఆర్థిక సహాయంగా తాను అందజేయగలనన్నారు. మరిన్ని వివరాలకు శ్రీ బి. క్రిష్ణయ్య, ఫోన్: 99082-10580 ను సంప్రదించగలరు.

# వధువు కావలెను

**వరుని పేరు** - రాజపుత్ర ఉమా మహేశ్వరరావు , **తండ్రి-** రాజారాం సింగ్, పాల్వంచ, ఖమ్మం జిల్లా, **విద్యార్హతలు** - యం.టెక్., **ఉద్యోగం -** స్థానిక ఇంజనీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్ , **కులం** - బొందిలీలు... బాబా ప్రేమికులై వున్న వధువు కావలెనని కోరుతున్నారు. మరిన్ని వివరాలకు ఫోన్- **96661 87472** సంప్రదించగలరు



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

***(గత సంచిక తరువాయి)***

అనగనగా ఒక అడవి వుంది.

అక్కడ పులికి పిల్ల పుట్టింది.

పిల్ల పుట్టిన కాసేపటికే తల్లి చనిపోయింది.

పాపం, పులిపిల్లకి ఆకలి వేసింది.

దాహం వేసింది.

పాలిచ్చే అమ్మలేదు.

అన్నం పెట్టే అమ్మ లేదు.

రోజుల తరబడి ఆకలితో అలమటించిపోతున్న పులిపిల్ల, గొర్రెల కాపరి కంటబడింది.

అయ్యో! పాపం! అని జాలి పడ్డాడు.

దాన్ని ఇంటికి తీసుకువెళ్ళాడు.

తన గొర్రెలతో పాటే దానికి కాస్తంత దాణా వేసేవాడు.

పులిపిల్ల గొర్రెల్లో కలిసిపోయింది.

'నేను పులిని.

జంతువుల్ని వేటాడి తినడమే నా జీవన ధర్మం' అన్న సంగతిని మరచిపోయింది.

ఒకరోజున ఏమయిందీ, గొర్రెలతో ఆడుకుంటున్న పులిపిల్ల ఓ పెద్దపులి కంటబడింది.

అరే! ఇదేమిటి! ఇది పులిపిల్ల! మా జాతిది గోర్రెలతో ఆడుకొంటోంది అనుకొని,

'నాతో వచ్చేయి, మహారాజులా బ్రతుకు' అంది.

మన పులిపిల్ల దాని మాట వింటేకదా!

నేను ఈ గొర్రెలను వదిలి వచ్చేది లేదని తేల్చి చెప్పింది.

నేనూ వాళ్ళలో ఒకదాన్నే.

వాళ్ళు నేను వేరు కాదు అంది.

ఈ మాట చిరాకు తెచ్చింది పెద్దపులికి.

ఇలా చెపితే వినదు ఇది.

దీనికి అది ఎవరో తెలియాలి మొదట.





అప్పుడే నామాట నమ్ముతుంది అని అనుకొని, నాతోరా! నిన్నొక చోటకి తీసుకువెడతానంది. సరే పెద్దపులి, పులిపిల్ల కదిలాయి. చెరువు దగ్గర ఆగాయి. ఈ నీళ్ళలోకి తొంగిచూడు అంది పెద్దపులి. చెప్పినట్లే చేసింది పిల్లపులి. నీళ్ళలో ఏం కనిపించింది? దాని మొహం! అంతే, అరే! నేనూ పులినేనన్నమాట. గొర్రెని కాదన్నమాట అనుకొంది.

ఇహ అప్పటి నుంచి గొర్రెలమందని వదలిపెట్టింది.

పులుల మధ్యకి వెళ్ళింది.

శేషజీవితాన్ని పులిగానే గడిపింది అని బాబావారు పులిపిల్ల కథని మెహెరాశ్రమం పిల్లలకు చెప్పారు.

ఈ కథలోని గొర్రె సత్యం తెలియని ప్రాపంచిక మనిషికి ప్రతీక అయితే గొర్రెలమంద సామన్య ప్రజ.

పులిపిల్ల అజ్ఞాని.

ఎదిగిన పులి సద్గురువు.

మరి నీటి మడుగు ఆత్మసాక్షాత్కార మార్గం.

నీటిలో ప్రతిబింబాన్ని చూడటమంటే నిజస్వరూపాన్ని గుర్తించడం బ్రహ్మైక్యం అని బాబావారు గొర్రె - పులి కథని విశ్లేషించారు.

పులిపిల్ల గొర్రె కాదు.

కానీ నేను గొర్రెనే అనుకొంది.

నీటి మడుగున దాని ప్రతిబింబాన్ని ఇంకో పులి చూపించే వరకు అది నేను గొర్రెనే అనుకొంటూ వచ్చింది.

అంటే నిజస్వరూపం తెలిసే వరకూ పులిపిల్ల అపోహలోనే వుంది.

మనిషి విషయంలోనూ ఇంతే.

భగవదంశ మనిషిలో వుంది. కానీ ఆవైనం తెలియదు. స్వస్వరూపం జ్ఞానం లేదు. అదొక అజ్ఞానం. ఇందువల్లనే నేను మానవుడినే నన్న అపోహలో పడి, చావు పుట్టుకల వలయంలో కొట్టుకుపోతుంటాడు మనిషి.

సద్గురువు తారసపడే వరకు మనిషి పరిస్థితి ఇంతే. సద్గురువు సాంగత్యం వల్ల నిజస్వరూపాన్ని చూడగలిగే వరకూ, మనిషి అజ్ఞానంలో మునిగి తేలుతుంటాడు అని బాబావారు గొర్రె – పులిపిల్ల కథని ఆధ్యాత్మిక మార్గానికి అన్వయించి చెప్పారు.

పిల్లలు బాబావారి మాటల్ని శ్రద్ధగా విన్నారు.

వీరంతా కారణజన్ములు.

అవతారుని విశ్వ కార్యక్రమంలో తమవంతు పాత్ర నిర్వహిస్తున్న అదృష్టవంతులు.

ఆవేళ్టి నుంచి ప్రేమాశ్రమం స్కూలు పున:ప్రారంభమైంది.

ఎనిమిదింటికే బెల్లు కొట్టేవారు.

పదింటి వరకు అంటే రెండు గంటలు క్లాసులు నడిచేవి.

ప్రేమాశ్రమం స్కూలు కోసం తడికల పాక వేశాక తొమ్మిదింటికి క్లాసు మొదలయ్యేది.

మధ్యాహ్నం పన్నెండింటి వరకు పాఠాలు చెప్పేవారు.

ఆదివారం నాడు కూడా ఇంతే.

ఇహపోతే పుస్తకాల విషయానికొస్తే వాటిని బాబావారే పిల్లల చేతిలో స్వయంగా పెట్టారు.

మెహెరాశ్రమం బాలుర స్కూలు సంగతికి వస్తే, ఏడు నుంచి తొమ్మిది వరకు ఉదయం, రెండు నుంచి నాలుగు వరకు మధ్యాహ్నం వాళ్ళ క్లాసులు నడుస్తున్నాయి.

డిసెంబరు 22వ తేదీన బాబావారు హజరత్ బాబాజాన్ ఉన్నత పాఠశాలని హజరత్ బాబాజాన్ ఇంగ్లీషు ఉన్నత పాఠశాలగా మార్చారు.

## నిద్రమత్తు తీరని దారాహన్సోటియా...

దారా హన్సోటియా సంగతి గుర్తుంది కదా పాఠక మహాశయులకి.

ఈ కుర్రాడికి తెల్లవారుఝామున ధ్యానం చేయటమంటే పరమ చిరాకు.

శుభ్రంగా రగ్గులో వెచ్చగా పడుకోకుండా ఏమిటి ఈ తంటా అంటాడు.

బాబావారు చాలాసార్లు చివాట్లు పెట్టారు.

మూడింటికి లేచి ధ్యానం చేయమని పదేపదే చెప్పారు.

నామాట వినకపోతే నిన్ను దూరంగా వుంచుతానని హెచ్చరించారు కూడా.

ఈ సంగతీ పాఠకులకి తెలుసు.

మరి ఇప్పుడు దారాహన్సోటియా ప్రస్తావన తెస్తున్నది ఎందుకు అంటే, అందుకు కారణం వుంది.

బాబావారు చెప్పారని బుద్ధిగా రెండు మూడు సార్లు ధ్యానం చేసాడు.

ఆ తర్వాత బద్ధకించేశాడు.

డిసెంబరు 22వ తేదీన బాబా వాడిని నిలదీశారు.





నేను చెప్పినట్లు ధ్యానం చేయడం లేదు.

ఎందుకని? ఏమయింది? అని అడిగారు.

దారాహన్సోటియా కాసేపు తటపటాయించాడు.

మరి ఏమనుకొన్నాడో మనస్సులో మాట చెప్పాడు.

తెల్లవారుగట్ల మూడింటికి భలే చలిగా వుంటుంది బాబా!

చలి వణికిస్తుంటే, ఏకాగ్రత కుదరడం లేదు.

అందుకనే ధ్యానం చేయటంలేదని నసుగుతూ నిజం చెప్పాడు.

నీది కుంటిసాకని బాబా వాడి మాటని కొట్టేశారు.

చలి పేరు చెప్పి ఆధ్యాత్మిక మార్గానికి దూరమయితే, నీ సాధన మంటకలుస్తుందని చివాట్లు పెట్టారు.

శీతాకాలం చలి గజగజ వణికిస్తోందంటారు.

ఎండాకాలం ఎండ మాడ్చేస్తోందంటారు.

వర్షాకాలం వర్షాలు వుక్కిరి బిక్కిరి చేస్తున్నాయంటారు.

ఇవన్నీ కుంటిసాకులు,.

ఈ సాకులు చెప్పటం మానవ నైజం.

మరి నీవు అందరిలాగా ఎప్పుడూ ఏదో వంక చెప్తూంటే, ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్ళలేవు.

వంకలు పట్టుకు వ్రేలాడకు అని బాబావారు ఆ కుర్రాడికి గట్టిగా బుద్ధి చెప్పారు.

వాడు లెంపలు వేసుకొన్నాడు.

మళ్ళీ మీ ఆజ్ఞ మీరనన్నాడు.

ప్రేమమూర్తి వాడి తప్పుని క్షమించారు.

కొత్త ఉపదేశం చేశారు.

మరీ మూడింటికి లేవవద్దులే.

గడియారం ఐదు కొట్టగానే లేచి కూర్చో.

కళ్ళకి గుడ్డ కట్టుకో.

బుద్ధిగా కూర్చొని భగవన్నామ స్మరణ చేయి.

పదే పదే భగవన్నామం స్మరిస్తే, ఏకాగ్రత అదే కుదుర్తుంది.

నీ ధ్యానం దారిన పడుతుంది అని మెహెర్ ప్రభువు దారామన్సోటియాకి ఓ చిట్కా చెప్పారు.

ఈ చిట్కా రోగికి మళ్ళీ మళ్ళీ త్రాగాలనిపించే మారీఫల రసాయనం వంటిది.

ఏమయినా మన దారామన్సోటియా అదృష్టవంతుడు.

ఈ కష్టమూ ఓ కష్టమేనా అంటూనే ప్రభువు సూక్ష్మ మార్గాన్ని చూపించారు.

డిసెంబరు 23వ తేదీన బాబావారు భగవత్ సాక్షాత్కారం గురించి చెప్పారు.

మనిషిపై మాయ ప్రభావం పూర్తిగా తగ్గాకనే ఆ వరసిద్ధి లభిస్తుందన్నారు.

వాడిగా వేడిగా ఉరుకులు పరుగులు తీస్తుంది మాయ.

కానీ దైవ సాక్షాత్కారానికి ఐదు నిముషాల ముందు మాయ చప్పబడుతుంది.

ఉధృతంగా దూసుకుపోతున్న మాయని ఆపడం, కదలనీయకుండా చేయడం చాలా కష్టం. ఇది ఒక్కసారి చేయలేరు. మాయ దూకుడుని కొంచెం కొంచెం తగ్గిస్తూపోవాలి.

అలా చేస్తే, అది కొంతసేపటికి కదలకుండా ఆగిపోతుంది అన్నారు.

మాయ వేగాన్ని నియంత్రించడాన్ని బాబావారు వేగంగా దూసుకుపోతున్న రైలుతో పోల్చారు. స్టేషను వస్తూనే రైలు ఒక్కసారి ఆగదు. స్టేషన్ దగ్గర పడుతున్నకొద్దీ రైలు స్పీడు తగ్గుతుంది. ప్లాట్‌ఫారం పైకి నెమ్మదిగా నడుస్తున్నట్లు వచ్చి ఆగుతుంది.

మాయ స్పీడు విషయంలోనూ ఇంతే.

మాయ ఉధృతం క్రమంగా తగ్గుతుంది.

దాని వేగానికి కళ్ళెం ఎప్పుడు పడుతుంది?

ఇంకో ఐదు నిముషాల్లో భగవత్ సాక్షాత్కారం లభిస్తుందనే సరికి మాయ కళ్ళెం బంధం పడుతుంది అని బాబావారు పేర్కొన్నారు.

బ్రహ్మైక్యం శుభఘడియ దగ్గర పడుతుంటే, స్థూల, సూక్ష్మ, మానసిక ప్రపంచాలు స్థంభించిపోతాయన్నారు. వాటిల్లో చలనం వుండదన్నారు. అయితేనేం, నేనే భగవంతుడిని. నేనే భగవంతుడిని అన్న దివ్య నాదం వినిపిస్తుంది. ఆ నాద ఘోష మారుమ్రోగుతూనే వుంటుంది. ఇవన్నీ మీ బుర్రకి అందని సంగతులు అని బాబావారు తేల్చి చెప్పారు.

ఇలా ఇక్కడ మెహెరాబాద్‌లో బాబావారు మాయ విరుగుడు మంత్రోపదేశం చేస్తుంటే, టోకాలో పెసూ, సబ్నిస్ తెగ హడావుడి పడుతున్నారు. ఎందుకంటే అక్కడ ఇంకా ఎనిమిది ఎడ్లబళ్ళ సామాను వుంది. బాబావారు తదితరులు మెహెరాబాద్‌కి తరలివెళ్ళినా, వీళ్ళిద్దరూ పాపం ఇంకా అక్కడే చలికి వణికిపోతూ వుండిపోయారు. ఎడ్లబళ్ళు వెంటనే దొరక లేదు. ఒక ట్రాక్టరు కూడా అవసరమనిపించింది. కానీ ట్రాక్టరు సమయానికి దొరకలేదు. ఇవి దొరికే వరకూ పెసూ, సబ్నిస్‌లకి టోకా బస తప్పలేదు. ఆశ్రమం ఎత్తేయటంతో వంటకీ ఏర్పాట్లు లేవు. దొరికిన బ్రెడ్‌తో కడుపు నింపుకొన్నారు. టీ త్రాగి తృప్తిపడ్డారు. వీళ్ళ మెహెరాబాద్ యాత్రకి డిసెంబరు 23న ముహూర్తం కుదిరింది. సామాన్లను ఎనిమిది బళ్ళకి, ట్రాక్టరుకీ ఎక్కించే సరికి సాయంకాలం అయ్యింది. మెహెరాబాద్ చేరేసరికి అర్ధరాత్రి అయ్యింది. నలుగురు మనుష్యుల సాయంతో పెసూ సామాన్లు దింపించాడు. అరుపులు కేకలు లేకుండా ఓపికగా చేశాడా పని. ఎక్కడ చప్పుడు జరిగితే బాబావారికి ఎక్కడ నిద్రాభంగం అవుతుందేమోనని భయపడుతూ ఎవర్నీ గట్టిగా మాట్లాడనివ్వలేదు. సామాన్లను దించడం, ఓ ప్రక్కన పెట్టడం చప్పుడు





లేకుండా చేయమని పదేపదే చెప్పాడు. రాత్రి రెండు గంటల ప్రాంతంలో బాబా కొండ దిగి వచ్చారు. పెసూ భుజం తట్టి శహభాష్ చెప్పారు. ప్రభువు అభినందనతో పొంగిపోయాడు పెసూ.

పడ్డకష్టం మరిచిపోయాడు.

బాబావారు క్రైస్తవుల పండగల్ని ఎప్పుడోకానీ జరిపేవారు కాదు. అయితే ఈసారి క్రిస్టమస్‌కి స్కూలుకి శెలవు ప్రకటించారు. శాంతి సందేశంతో భువికి వచ్చిన ఏసుక్రీస్తు జన్మదినాన్ని డిసెంబరు 25న క్రిస్టమస్‌ను ఘనంగా జరుపుకొంటారు క్రైస్తవులు. ప్రస్తుతం అక్బర్ ప్రెస్‌లో వుంటున్న బ్రిటీషు దొరగారు మెరిడిత్ స్టార్ కూడా క్రైస్తవుడే కదా. బాబావారిలో తన ఏసు ప్రభువుని చూస్తున్నాడాయన. అందుకనే మధ్యాహ్నం బాబావారి దర్శనానికి వచ్చాడు. మెహెరాబాద్‌లో క్రిస్టమస్ వేడుకలు లేకపోవటం ఆశ్చర్యం కల్గించింది. ఆ మాటే అన్నాడు. తన ఇచ్ఛ మేరకే వేడుకలు చేయటం లేదీవాళ అని బాబావారు శెలవిచ్చారు.

నేల నాలుగు చెరగులా చూడండి. ఏ మూలకైనా వెళ్ళండి. ఏం కనిపిస్తాయి? మత సిద్ధాంతాలు, ఆదర్శ వాక్యాలు, కర్మకాండలు – ఇవే కదా! అవన్నీ బూజు పట్టిన పద్ధతులు. ఇక్కడ మనం కూడా ఆ ప్రకారం నడుచుకోవాలా? అలా చేస్తే మనకి బయటి ప్రపంచానికీ తేడా ఏమైనా వుంటుందా! మీరే ఆలోచించండి. మరి ఇక్కడ మెహెరాబాద్‌లో శ్రేష్ఠమైన పద్ధతి – మతపరమైన పూజలు, పునస్కారాలన్నింటిలోకీ ఉత్తమమైన పద్ధతిని పాటించాలి. అది ఏమిటీ? ఏమిటీ అంటే, నాకు విధేయులుగా వుండాలి. నా మాట జవ దాటకూడదు. అలాచేస్తే, మీకు మతపరమైన కర్మకాండల నుంచి ముక్తి లభిస్తుంది. సంప్రదాయ బంధనాల నుంచి విముక్తి వస్తుంది అని బాబావారు స్పష్టం చేశారు.

## పత్రికలు – విమర్శ

అప్పట్లో మెహెర్ ప్రభువుని దుమ్మెత్తి పోస్తూ పత్రికల్లో వార్తలు వచ్చేవి. అడపాదడపా కాదు, క్రమం తప్పకుండా దుష్ప్రచారం జరిగేది. ఈ విమర్శనాస్త్రాల వెనుక హస్తం ఎవరిదైవుంటుంది? ఇంకెవరిది మన కల్నల్ ఇరానీ గారిదే. ఆయన ఎవరో తెలుసు కదా? బాబా ప్రేమలో అందరికీ ఆదర్శురాలైన మెహెరా గారికి కల్నల్ గారు స్వయానా మేనమామ. ఆయన అమాయకుడు కాదు. మూర్ఖుడూ కాదు. మంచి ఏదో, చెడు ఏదో తెలుసుకోగల తెలివితేటలున్నాయి. అయినా సరే ఏం పోయేకాలమొచ్చిందో కానీ, బాబావారిని ఆడిపోసుకోవడమే తన జీవిత ధ్యేయంగా పెట్టుకున్నారు. అడిగినవాడికీ, అడగనివాడికీ తప్ప ఎవరికీ ఏమీ చెప్పను అన్నాడట వెనకటికి ఓ పెద్దమనిషి.

మన కల్నల్ గారిదీ అదే ధోరణి. తెలిసిన వాళ్ళ ముందర, తెలియని వాళ్ళ ముందర

బాబాని దుమ్మెత్తిపోసేవాడు. చెవిలో జోరీగలాగ వుండేది ఆయన తంతు. పూనేలో వుంటున్న బాబావారి బాల్యమిత్రుడు బైలీని కూడా వదల్లేదు.

'నామాట నమ్ము మీ బాబా ఏమీ మంచివాడు కాదు.

ఆయన పంచన ఎంతకాలం వుంటావు. వచ్చేయి' అని వూదరగొట్టేశాడు మాటల్తో.

బాబా మత్తు దిగలేదు.

బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు.

అంతే బైలీ కల్నల్‌గారి వల్లో పడ్డాడు.

మద్యం, మగువలకి లొంగని మగధీరుడెవ్వరోయ్ అని కల్నల్‌గారు కాలరు ఎగరవేశాడు.

పాపం బైలీకి త్రాగుడు అలవాటుంది.

ఆడదాని కొంగు తగిలితే కరిగిపోయే మనసుంది.

ఆడవారి సరసన కూర్చొని మద్యం సేవిస్తూ, పాటలు వినడం బైలీకి ఓ గొప్ప సరదా.

బైలీ సరదాలని తీర్చడం కోసమే నేను వచ్చానన్నాడు కల్నల్ గారు.

ఇద్దరికీ మంచి దోస్తీ కుదిరింది.

బైలీ నెమ్మదిగా ఆయన పంచకి చేరసాగాడు.

ప్రలోభాలకి బలి కానివారే అవతారుని దగ్గర వుండగలుగుతారు.

అది చాలా కష్టం.

ఈ సంగతిని బాబావారే స్వయంగా చెప్పారు.

ఈ ప్రలోభాల సృష్టికర్త కూడా ప్రభువే మరి.

ఎందుకు సృష్టిస్తాడో ప్రలోభాలని?

అదో సరదా ఆయనకి.

నా దగ్గర వుండాలంటే ఎప్పుడూ ఏదో ఒక పరీక్షకి సిద్ధం కావాలి.

వాటిల్లో ఉత్తీర్ణులు కావాలి.

అప్పుడే నాకు దగ్గరవుతారు అని బాబావారు అంటారు.

కష్టమైనా ఇష్టమని వచ్చానయ్యా అనేవాళ్ళే అవతారుని మండలి అవుతారు.

ఇహ మళ్ళీ బైలీ కథలోకి వస్తే...

బైలీ గ్రహపాటు బాబావారి దృష్టికి డిసెంబరు 27వ తేదీన వచ్చింది.

బైలీ జూడస్‌గా మారవచ్చని బాబా హెచ్చరించారు.

అలా జరుగనీయనని భరోసా పలికారు.

వాడంటే నాకెంతో ఇష్టం.

వాడిని దారితప్పనీయనన్నారు.

పరాత్పరుడు ఏసుక్రీస్తుగా అవతరించినప్పుడు, ప్రభువు మండలిలో వాడు జూడాస్,





ప్రభువుకి అతి దగ్గరవాడు.

కానీ ఏసుని వెన్నుపోటు పొడిచిన ఘనుడు అతనే. కల్నల్ గారి ప్రలోభాల్లో పూర్తిగా పడితే, బైలీ బాబావారి పాలిటి జూడాస్ అవుతాడు.

చరిత్రలో దుష్టుడిగా మిగిలిపోతాడు.

అందుకనే కామోసు బైలీని తీసుకురమ్మన్నారు.

విష్ణు వెంటనే పూనాకు బయలుదేరాడు.

బైలీని కలిశాడు. బాబావారు రమ్మంటున్నారని చెప్పాడు.

ఎంతగా కల్నల్ గారి ప్రభావంలో వున్నా, బాబావారు రమ్మనగానే మనిషిలో చలనం వచ్చింది.

తన తప్పు తెలిసింది.

అహమ్మద్ నగర్ బస్సు ఎక్కాడు.

డిసెంబరు 28న మెహెరాబాద్‌లో కాలుపెట్టాడు.

బాబావారి పాదాలపై పడ్డాడు.

బావురు మన్నాడు. తప్పయింది క్షమించమంటూ లెంపలు వేసుకొన్నాడు.

"నేను మారిపోతాను బాబా, నామాట నమ్ము" అని వేడుకొన్నాడు.

ప్రభువు మనస్సు కరిగింది.

ఎంతైనా చిన్నప్పటి నేస్తం కదా!

సరే, ఇహ మళ్ళీ ఇలా చేయకు అని దగ్గరకి తీసుకొన్నారు.

హమ్మయ్య!

నేను గట్టెక్కినట్లే అనిపించింది బైలీకి.

కల్నల్‌పై ప్రతిదాడికి దిగుతానన్నాడు.

బాబావారు మంచిది అన్నారు.

మీపైన కల్నల్ గారు లేనిపోని అభాండాలు వేస్తున్నాడు.

అవాకులు చవాకులు ప్రేలుతున్నాడు.

పత్రికల్లో అతగాడి మాటలను త్రిప్పికొడ్తాను.

ఘాటుగా జవాబిస్తాను అన్నాడు బైలీ.

కల్నల్ ఇరానీపై వ్యక్తిగతంగా కక్షపెట్టుకోవద్దని బాబా హితవు చెప్పారు.

'అతగాడిని చూసి జాలిపడు, ద్వేషించకు, కల్నల్ చేసిన తప్పు మనం చేయకూడదు అన్నారు.

కానీ కల్నల్ ఇరానీ విమర్శిస్తున్నాడు.

నిజమే కాదనను.

అతని మాటల్ని మనం పట్టించుకోకూడదు.

అయ్యో ఇలా అంటాడా అని బాధపడకూడదు.

ఎత్తుకి పైఎత్తు వేసి బుద్ధి చెప్పాలనీ అనుకోకూడదు మనం.

అతనిలా మనం ప్రవర్తించకూడదు అన్నారు.

విమర్శకు ప్రతివిమర్శ సమాధానం కాదని బైలీకి వివరించారు.

మరి ఏం చేయాలి?

చేతులు ముడుచుకు కూర్చోవాలా?

బైలీ కుత కుత వుడికిపోయాడు.

ఆ మహానుభావుడి పేరు చెప్పి ఇంతకాలానికి గాడి తప్పాను.

నా బాబానే దుమ్మెత్తి పోసేంత మొనగాడా ఈ కల్నల్ గారు అని కోపంతో ఊగిపోతున్నాడు.

బైలీ ఏ అఘాయిత్యానికి పూనుకొంటాడో అని చూసేవాళ్ళకి భయం పట్టుకొంది.

కోపం వద్దని బైలీకి బాబా మరోసారి నచ్చ చెప్పారు.

కల్నల్ గారు ఎంత అడ్డదిడ్డంగా ప్రవర్తించినా కోపం తెచ్చుకోకు.

సహనం పట్టు అన్నారు.

ఎవరైనా చెంప చెళ్ళు మనిపిస్తే ఏసుప్రభువు ఏం చేయమన్నాడో గుర్తుందా అని ప్రశ్నించారు.

ఈ చెంపపైన కొడితే తిరిగి కొట్టమనలేదు సరికదా రెండో చెంప చూపించి “వూ, రా, కొట్టు ఇక్కడకూడా” అని ఏసుక్రీస్తు అనలేదా అని బైలీని అడిగారు.

బైలీకి ఆ కథ తెలియకపోతే కదా! ఏం సమాధానం చెప్తాడు.

వంచిన తల ఎత్తలేదు.

చిన్ననాటి నేస్తం అంతరంగం బాబావారికి తెలియకపోతే కదా.

అందుకనే ఏసుక్రీస్తు అన్న ఏ ఒక చెంపపై కొట్టినా రెండో చెంప చూపించు అన్న మాటల్లో దాగిన అర్థాన్ని వివరించారు.

సహనం మూర్తీభవించాలి మనిషిలో.

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని ఎదురుదెబ్బలు తగ్గిలినా సహనంగా వాటిని భరించి ముందుకు కదలాలి.

అసహనమే నీ సొత్తు అయితే, కల్నల్‌కీ – బైలీకీ తేడా వుంటుందా అని అంటూ బైలీని శాంతింపచేశారు.

ప్రభువు మాటలు మిత్రుడికి కొంచెం ఆలస్యంగానైనా బుర్రకెక్కాయి.

బాబా మాట నిజమే కదా అనిపించింది.

మరి ఇప్పుడు ఏం చేయాలన్న మీమాంసలో పడ్డాడు.

ఇది గమనించిన బాబావారు కొత్త హితబోధ చేశారు. మీ నాన్న గారిని ఎవరైనా





శాపనార్థాలు పెట్టారనుకో, కోపంతో వూగిపోతావు. వాడు నాన్నని తిట్టాడు కాబట్టి నువ్వు వాడి తల్లిపై తిట్ల వర్షం కురిపిస్తావు. ఇలా చేయడం సహజమేననుకో.

కానీ అలా అయితే నీకూ – నీ ప్రత్యర్థికీ తేడా ఏమైనా వుంటుందా?

ఇసుక తక్కెడ – పేడ తక్కెడ అన్న సామెతగా వుంటుంది.

తండ్రిని తిట్టినవాడు శత్రువు కాదు. ఒక విధంగా ఆప్తుడు.

ఎందుకంటే, వాళ్ళ నోటి దూకుడు నీకో మంచి పాఠం.

ఏమిటీ ఆ పాఠం అంటావా? ఆ పాఠం ఏమిటీ అంటే, ఎవరెంతగా రెచ్చగొట్టినా, చలించకూడదు. తిట్ల వర్షం జోరెత్తిన కొద్దీ నిబ్బరం, సహనం పెరగాలి.

పరిస్థితి ఎంతగా ప్రతికూలంగా వున్నా సరే, మాటల తూటాలని లెక్కపెట్ట కూడదు సరికదా నోటికి తాళం వేసుకోవాలి. ఇదీ, ఈ పాఠాన్ని నోటి దూకుడురాయళ్ళు నేర్పుతారు. ఎంతో మేలు చేసిన వారవుతారు.

కాబట్టి మీరు ఏంచేయాలి. నోటికి తాళం వేసుకోవాలి. క్షమాగుణం అలవర్చుకోవాలి. ఎవరు ఎంతగా నోరు పారేసుకున్నా, వాళ్ళ మాటల్ని మనస్సులో పెట్టుకోకూడదు.

ఈ చెవితో విని, ఆ చెవితో వదిలేయాలి.

ఓపిక, క్షమ, పెద్దమనస్సు – ఇవీ మీరు నేర్చుకోవాలి.

అవే సాధకునికి శ్రీరామరక్ష అని బాబావారు చాలా ఓపికగా బైలీకి వివరించారు.

నీ దృక్పథం క్షమకి ప్రతీక కావాలి అన్నారు.

నీ వైఖరి సహనానికి మారుపేరు కావాలన్నారు.

కల్నల్ ఇరానీ లాగా మారవద్దని హెచ్చరించారు.

అన్నింటినీ సహించు. అడ్డాలు ఎన్నైనా అధిగమించు.

కోపాన్ని దిగమింగు. ఇది కష్టమే కానీ కోపాన్ని దిగమ్రింగడం నేర్చుకో అని అంటూ బాబావారు ఓ కబీరు సూక్తిని గుర్తుచేశారు.

**“ఏదైనా గుటుక్కున మింగేయాలని వుందా అయితే మ్రింగేయి నీ కోపాన్ని”**

అని కబీరు శెలవిచ్చాడోసారి.

కబీరు దిగమ్రింగమన్నది అల్లాటప్పా కోపం కాదు. ప్రత్యర్థిని క్షణాల్లో మసిచేయాలనిపించే కోపాన్ని. అంతటి శక్తిని సాధిస్తే, ప్రతి మనిషి గరళకంఠుడవుతాడు.

బాబావారు ఇంకోమాట శెలవిచ్చారు. కల్నల్ వంటివారి వ్యతిరేకత నుంచి నేర్చుకోవాల్సింది ఎంతైనా వుందన్నారు.

అదొక గొప్ప పాఠం అన్నారు. మన పని గురించి ఎవరికీ చెప్పం.

మనకి ప్రచారమూ వద్దు. కానీ ఈ పని మన వ్యతిరేకులు మనం అడగకుండానే చేస్తున్నారు. మన పనిపై బురద జల్లడం, మనపై అవాకులు చవాకులు పేలడం వల్ల మన పని నలుగురు దృష్టికీ వస్తోంది.

మన విధి విధానాలు, కార్యక్రమం నలుగురికీ తెలుస్తున్నాయి. బహుశా ఇంతగా మన గురించి, మనం ప్రచారం చేసుకోలేము. మరి ఇది వాళ్ళు అంటే కల్నల్ వంటి మహానుభవులు మనకి చేస్తున్న గొప్ప ఉపకారం. గమ్మత్తు ఏమిటీ అంటే, నేనంటే వాళ్ళకి గిట్టదు కానీ వాళ్ళెప్పుడూ నా గురించే మాట్లాడుతున్నారు.

నా గురించే ఎప్పుడూ ఆలోచిస్తున్నారు.

వాళ్ళకి మరో ధ్యాస లేదు. మరి ఈ రకంగా కూడా నాకు వాళ్ళు పెద్దపీట వేస్తున్నారు అని బాబా చమత్కరించారు.

ఈ మాటకి అందరూ ఫక్కున నవ్వారు. బాబావారన్న మాట నిజమే కదా.

బాబాని దుమ్మెత్తిపోయాలనుకుంటూనే బాబా నామస్మరణ చేస్తున్నారు.

భలే గమ్మత్తుగా అనిపించింది. చరిత్రపుటలు తిరగవేసి చూస్తే, కల్నల్ వంటి మహానుభావులు ఎందరో కన్పిస్తారు.

**వాళ్ళంటే పరబ్రహ్మకి ఇష్టం.** మీ మనస్సులో భావాలు నాకు తెలియవా అన్నట్లు బాబావారు వారి భావాలకి భాష్యం చెప్పారు. మీరొకరకంగా నన్ను సేవిస్తున్నారు. కల్నల్ వంటివారి సేవ మరొక రకంగా వుంటుంది.

మీది అనుకూల సేవ. వాళ్ళది ప్రతికూల సేవ. అనుకూలమైనా, ప్రతికూలమైనా, సేవ సేవే కదా. నన్ను ద్వేషిస్తూనైనా, వారు నన్ను స్మరిస్తున్నారు. కావాల్సింది ఇదే కదా. వాళ్ళ దృక్కోణం వేరే కాదనను. వాళ్ళ పరిధిలో వాళ్ళు ఆలోచించే హక్కు వాళ్ళది. తమ భావాలనీ, అభిప్రాయాలనీ వ్యక్తీకరించే హక్కు వాళ్ళకుంది అని అంటూ ప్రత్యర్థులయినంత మాత్రాన ఎవర్నీ ఖండించకూడదని బాబావారు మరోసారి స్పష్టం చేశారు. కల్నల్ వంటివారు చేస్తున్న పొరపాటు ఏమిటో వివరించారు. ఈ మహానుభావునికి మనస్సులో మాట చెప్పే హక్కు వుందనుకోండి. కానీ వీళ్ళు ఒక్కసారి నోరు తెరిస్తే మూత పడదు. నిగ్రహం తప్పుతుంది. దానితో మోతాదు మీరుతుంది వాళ్ళు చేసే ఎద్దేవ! ఆ దూకుడులోనే మనపై బురద జల్లుతారు.

ఇదొక వ్యాపకం. ఈ వ్యాపకం వల్ల కూడా వాళ్ళు లాభపడతారు అని బాబావారు పేర్కొన్నారు. కల్నల్ వంటి వ్యక్తుల పొడ మీకు గిట్టకపోవచ్చు. వాళ్ళ నోటి దురుసు మీకు నచ్చకపోవచ్చు. ఇదేమి బలహీనత వీళ్ళది అనుకోవచ్చు మీరు. అలా అని వూరుకోకుండా మీరూ వాళ్ళపై విరుచుకు పడ్డా, కారాలు మిరియాలు నూరినా గొప్ప అనుకొంటున్నారా? అలా చేయటం వల్ల ఏమవుతుందో తెలుసా? మీ బలహీనత బయటపడుతుంది. అప్పుడు వాళ్ళకీ మీకు తేడా వుండదు అని బాబావారు బైలీకీ, మండలివారికీ కొంచెం ఘాటుగానే చెప్పారు. మీరు నోరు పారేసుకుంటే నా మాట మీకు చెవికి ఎక్కనట్టేనన్నారు. మీరూ వాళ్ళలా చేస్తే ఇంతకాలం నే చెప్పిన హిత





వాక్యాలు, ప్రవచనాలు, బోధనలు, నా ఆదేశాల ప్రభావం మీపైన పడలేదన్నమాట.

కల్నల్ మహాశయుడి వంటివారి బలహీనతతో పోలిస్తే, మీ బలహీనత ప్రబలమైనది అంటాను. ఎందుకంటే మీరు నా దగ్గర వుంటున్నారు. నా సేవ చేస్తున్నారు. నా ఉవాచ వింటున్నారు.

అన్నింటికీ మించి నేనెవరో మీకు తెలుసు. మరి కల్నల్ వంటి వారు నా దగ్గర వుండటం లేదు. కాబట్టి నేనెవరో తెలియక నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని సరిపెట్టుకోవచ్చు. మీ విషయంలో అలా చేయలేము కదా. కాబట్టి కష్టాలని భరించండి. సహనం నేర్చుకోండి. నిమ్మకి నీరెత్తినట్లుండండి. అన్నింటినీ మించి కల్నల్ వంటి వాళ్ళని క్షమించి వదిలేయండి. వాళ్ళ చింత వద్దు. అసలు వాళ్ళని మరచిపోండి అని బాబావారు చాలా సావధానంగా **"సహనం"** మంత్రాన్ని ఉపదేశించారు.

"శాంతి", "సహనం" – ఈ రెండూ మండలివారి సొత్తు. ఎన్నో జన్మల ఫలం వల్ల ఈ జన్మలో అవతారుని సన్నిధికి రాగలిగారు. ప్రభువుకి విధేయులుగా, ప్రభు మాట దాటకుండా జీవితం గడుపుతున్నారు. అందువల్ల, కల్నల్ ఇరానీ గారి దుష్ప్రచారం వాళ్ళని కలవరపరిచింది. అయితే బైలీ లాగా వాళ్ళు కారాలు మిరియాలు నూర లేదు. యుద్ధ భేరీ మ్రోగించ లేదు.

అలా అని వాళ్ళేమీ చేతులు ముడుచుకుని కూర్చోలేదు. తమదైన శైలిలో, యథాశక్తి కల్నల్ వాదనల్ని త్రిప్పికొడుతున్నారు. కల్నల్ మహాశయుడు ఏ ఏ పత్రికల్లో అవాకులు, చెవాకులు పేలాడో, ఆయా పత్రికల సంపాదకులకి దస్తూర్, ఛార్జీ లేఖలు వ్రాశారు. కల్నల్ గారి రచనలు ఇంగ్లీషు, గుజరాతీ పత్రికల్లో పడుతున్నాయి. కాబట్టి కేవలం కల్నల్‌ని ఖండిస్తూ సంపాదకులకి లేఖ వ్రాస్తే సరిపోదు. కరపత్రం వేస్తే బాగుంటుందనిపించింది.

వెంటనే ఆ పనికి పూనుకొన్నాడు ఛార్జీ. బాబావారి విశిష్టత గురించి గుజరాతీ భాషలో ఓ చిన్న పుస్తకం తెచ్చాడు. కల్నల్ గారి సోదరి దౌలత్ మాయి బాబావారి సేవలో తరిస్తున్న వైనం స్పష్టంగా వ్రాశాడు. అన్న గారు బాబావారిని దుమ్మెత్తి పోస్తుంటే, చెల్లెలు అన్న మాటల్ని పట్టించుకోలేదు సరికదా మెహెర్‌బాబాని తన దైవంగా స్వీకరించి ఆరాధిస్తోంది అని వ్రాశారు.

బాబావారితో దౌలతా మాయి అనుభవాలని ఆ తల్లి మాటల్లోనే చెప్పారాపుస్తకంలో. అలాగే రుస్తుం రచనని కూడా ఆ పుస్తకంలో పొందుపరిచారు. బాబావారి పట్ల తానెందుకు ఆకర్షితుడయ్యాడో వివరించాడు రుస్తుం. ఉద్రేకాలకి లోనవ్వకుండా శాంత చిత్తంతో ఆలోచిస్తే తరుణోపాయం దొరుకుతుంది ఎప్పుడూ. ఇందుకు ఛార్జీ గారి చిరు పుస్తకం ఓ ఉదాహరణ అనవచ్చు.

**(సశేషం)**



# మెహెరు దేవుని కృపకై తపన

'నిన్ను నీవు ఎంతగా ప్రేమించుకుంటావో
అంతకంటే ఎక్కువగా నిన్ను నేను
ప్రేమిస్తాను'.
అని చాటి చెప్పిన ప్రియతమ తండ్రియైన
మన మెహెరు ప్రభునికి
వందనం అభివందనం.
' నేను బోధించుటకు రాలేదు
నేను మేల్కొల్పుటకే వచ్చితిని' అని తెలిపి
ప్రతివారిలో ప్రేమబీజాలు నాటి
ప్రతి హృదయ పుష్పాన్ని వికసింపజేసి
పరిసరాలన్నీ అపూర్వమైన
అనూహ్యమైన
పరిమళాలతో గుబాళింపజేసిన
మెహెరు ప్రభుని కృపకు పాత్రులైన
మానవాళి ఎంతో పరవశంతో
నీకు అర్పణమగుటకు వేచియున్నది
ఓ దేవదేవా.
నీ కరుణారస పూరితమైన
ఆప్యానురాగాలతో కూడిన
నీ చూపుని గాంచిన ప్రతి హృదయము
ఆనందంతో ఉప్పొంగి
నీ పరిష్వంగ భాగ్యము ఎప్పుడు
కలుగుతుందా అని
ఉరకలు వేస్తున్నది ప్రభూ.
' ఏదైనా సహిస్తానుగాని కపటాన్ని
సహించను'
అని తెలిపారు బాబా.
మాయా జలతారు మేలి ముసుగులో
జీవించే జీవులు తమ జీవిత గమ్యాన్ని
తెలుసుకోలేక స్వార్థపూరిత జీవితానికి
పెద్దపీట వేసి
ఇహ భోగములే పరమార్థములనే
చింతనలతో జీవించుచుండే
మానవాళిని క్షమించి
నీ కరుణా వీక్షణతో నీ ప్రేమ బాటలో
పయనించే భాగ్యాన్ని ప్రసాదించు
తండ్రి.
'ప్రతి జీవిలోనూ నేనున్నాను, ప్రతి
ఒక్కరినీ ప్రేమించు'
అని తెలిపారు బాబా.
ఈ జీవన ప్రయాణ మనుగడలో
గత జన్మల సంస్కారాలను
జతచేసుకొని
అనుభవిస్తూ ఆక్రోశిస్తూ జీవిస్తున్న
జీవులకు
నీ అపారమైన ప్రేమ రసాన్ని
అందించి
ప్రతి వారిని ప్రేమించేలాగున,
అభయమొసంగి ఆశీర్వదించు దేవా.
మెహెరుబాబా ప్రేమతో
పునీతులవ్వాలని
కోరుకుంటున్న ప్రతి ఒక్కరూ,
అనుబంధ ఆత్మీయతానురాగాలతో
సంచరించుచూ పయనించేలాగున,
వరమిమ్మని బాబాను
మనమందరమూ అర్థిద్దాం.

**యం. ఎస్. మణి, మచిలీపట్నం**





## గాయకులారా గమనించండి!!

# దమ్ నహీ

అహ్మద్‌నగర్ బాబా సెంటర్‌లో ఒక గొప్ప కవ్వాలీ గాయకునితో కార్యక్రమం మెహెర్‌బాబా ఎదుట ఏర్పాటు చేశారు.

అది బహుశా 1962వ సంవత్సరం.

ఆనాటి కార్యక్రమానికి మెహెర్‌బాబా కూడా హాజరయ్యారు.

బాబా స్టేజీపై కూర్చొని కవ్వాలీ ఆలకిస్తున్నారు.

ఐతే, కవ్వాలీ వింటున్నంత సేపు బాబా సంజ్ఞలు చేస్తున్నారు.

ఏమనీ!

**'దమ్ నహీ'** అంటూ పెదవి విరిచారు.

ఆ కవ్వాలీ పాడటం అయిపోయాక,

బాబా ప్రేమికుడైన సిద్దూని పిల్చి, అదే కవ్వాలీ గీతాన్ని బాబా పాడమన్నారు.

సిద్దూ అలా కవ్వాలీ ఆలాపిస్తుంటే,

బాబా లయబద్ధంగా తాళం వేశారు.

కార్యక్రమం అయిపోయాక బాబా సిద్దుని ప్రశంశించారు.

ప్రేమగా ఆలింగనం ఇచ్చారు.

ఆ తర్వాత బాబా ఆ గొప్ప కవ్వాలీ గాయకునితో

నీ గాత్రం చాలా చక్కగా వుంది.

ఐతే పాటలో నీ హృదయం చొప్పించలేదన్నారు బాబా.

అదే సమయంలో బాబా సిద్దూని ప్రశంశిస్తూ, నీవు హృదయంతో గానం చేశావు.

అందుకే ఆ సంగీతం నాకు చాలా మధురంగా వుంది.

సిద్దూ గానం భగవంతుని హృదయానికి తాకింది.

గుండెలోతుల్లోంచి పాడే ఆలాపలను భగవంతుడు ఆలకిస్తాడని బాబా అన్నారు.

అలాంటి పాటలను భగవంతుడు మెచ్చుకుంటాడన్నారు.

# మౌనదీక్ష

శ్రీ శివ రవీందర్, సిరిసిల్ల 2012 జూలై 9 నుండి 44 రోజుల మౌనం పాటించి, మెహెర్‌బాబాలో బాబా సమాధి చెంత విరమించినట్లు స్థానిక ప్రేమికులు తెలిపారు.

ఈ సందర్భంగా ఆంధ్రా రెస్టు హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

నివాళి

# నడుస్తున్న పాయిఖానా

**Tongue of the God గా కీర్తించబడ్డ బాబా మండలి సభ్యుడు ఏరుచ్ జెస్సావాలా 2001 ఆగస్టు అర్ధరాత్రి 2 గంటలకు తెల్లవారితే ఆగస్టు 31 అనగా, బాబాలో ఐక్యమయ్యారు.**

**- నోరి సూర్యనారాయణ**

"ఈ శరీరము ఒక నడుస్తున్న పాయిఖానాలాంటిదన్నారు మెహెర్‌బాబా.

బాబా శరీర త్యాగము చేసిన తరువాత రోజులవి. ముంబాయికి చెందిన బాబా ప్రేమికుడు రుస్తుము ఫలహాటీ ఆ రోజుల్లో మెహెరాజాద్‌లో బాబా మండలితో వున్నారు. **మెహెరాజాద్‌లోని తన అనుభవాలను ది రియల్ ట్రెజర్** అనే చిన్న గ్రంథంలో ఆయన పొందుపరిచారు. ఒక సందర్భంలో బాబా మండలి ప్రేమికుడు ఏరుచ్‌తో జరిపిన సంభాషణ గురించి తన గ్రంధంలో రుస్తుం ఫలహాటి ఇలా వివరించారు. ఆయన మాటల్లోనే...

ఒక రోజున ఏరుచ్‌తో కలిసి మార్నింగ్ వాక్‌గా మెహెరాజాద్ రోడ్డు చివరిదాకా నడుస్తున్నాము. మేం మెయిన్‌రోడ్డు దాకా వెళ్ళి తిరిగి వెనక్కి వెళ్తూ, నా కడుపుబ్బిపోతోందని చెప్పి, ఏరుచ్ అలా పొలాలకేసి వెళ్ళి మూత్రవిసర్జన చేసి... హమ్మయ్య అని గాలి పీల్చుకున్నారు. కాలు ముడుచుకున్నాక ఎంత హాయిగా వుందో తెలుసా? అని నవ్వుతూ నాతో అన్నారు. ఎంతో ఉపశమనం కల్గిందన్నారు..మనస్సులోని మాటచెబుతున్నట్లు.

ఈ సంభాషణనే కొనసాగిస్తూ, "మూత్రవిసర్జన తర్వాతనే **"ఆత్మకి"** ఇంత హాయిగా ఉంటే, ఇంత బరువైన శరీరాన్ని విడిచిపెట్టిన తర్వాత ఆత్మ మరెంత ఆనందాన్ని అనుభవిస్తుందో కదా అని అన్నారు.

మెహెర్‌బాబాతో జరిగిన ఒక సంఘటన జ్ఞప్తికి చేసుకుంటూ ఏరుచ్ ఇంకా ఇలా చెప్పారు... తన తండ్రి పాపా జస్సావాలా చనిపోయినప్పుడు నేనూ బాబా మా తండ్రి గారింటికి వెళ్ళాం. బాబా మా ఇంట్లోకి రాలేదు. నన్ను వెళ్ళి మా నాన్నను చూసి త్వరగా వచ్చేయమన్నారు. నేనలాగే చేశాను. ఆ తర్వాత మా నాన్న పార్థివ శరీరాన్ని పార్సీ మతస్తుల ఆచారంగా అంత్యక్రియల కోసం **"టవర్ ఆఫ్ సైలెన్స్"** పై ఉంచారు. బాబా ఆ శరీరాన్ని చూపిస్తూ అది ఏమిటి? అని అడిగారు. బాబా అది 'పాపా' యొక్క శరీరము అని చెప్పాను. ఆ సమాధానంతో బాబా తృప్తి చెందలేదు. బాబా తిరిగి మళ్ళీ అడిగారు. అది ఏమిటని? మళ్ళీ నేను అదే సమాధానం చెప్పాను. బాబా మళ్ళీ అది ఏమిటంటూ తిరిగి ప్రశ్నించారు. బాబా సర్వజ్ఞుడు. ఆయనకు తెలియనిదేమి ఉంటుంది. అలాంటిది చనిపోయిన నా తండ్రి శరీరమని చెబితే అర్థము కాకుండా వుంటుందా అనుకున్నాను. దాంతో బాబాకు వివరంగా తెలియజేద్దామన్న ప్రయత్నం చేస్తూ బాబా ఎప్పుడైతే ఒక మనిషి చనిపోతాడో, అప్పుడు అతని శరీరము నిర్జీవమై పోతుంది. అదే ఆ మృత కళేబరము అని చెప్పాను. ఈ విధంగా బాబాకి చెప్పడం నాకు అసమంజసంగా అనిపించింది.





బాబా వెంటనే మాటమార్చి "నీవు ప్రతి రోజూ ఉదయాన్నే మలవిసర్జన చేస్తావు కదా? అన్నారు. అవును బాబా అన్నాను. మలవిసర్జన తర్వాత విసర్జించిన మలాన్ని చూసి అయ్యో అని విలపిస్తావా అన్నారు. లేదు బాబా అన్నాను. మల విసర్జన తర్వాత ఒక తెలియని ఆనందానుభూతి పొందుతానన్నాను. ఈ మాటలంటూ ఏరుచ్ పకపకా నవ్వాడు. ఎందుకంటే ఏరుచ్ అప్పటికే వయస్సురీత్యా పెద్దవాడయ్యాడు. ఆ రోజుల్లో మలబద్ధకం సమస్య దండిగా వుండేదాయనికి. కాబట్టి ఆ బాధ, అలౌకిక ఆనందమేమిటో ఏరుచ్‌కు బాగా తెలుసు. ఆ మృత కళేబరాని చూపిస్తూ మరణ ప్రక్రియ ద్వారా ఆత్మ శరీరాన్ని విసర్జిస్తుంది. నీవు చూస్తోంది మీ నాన్న గారి ఆత్మ వదిలివెళ్ళిన మృత శరీరాన్ని చూస్తున్నావని బాబా వివరించారు. "మన నిత్యజీవితంలో శరీరానికి అనేక ప్రాధాన్యతలు ఇస్తాం. ఎన్నో అలంకరణలు చేస్తాం. ఆత్మని పట్టించుకోం. దాన్ని సంపూర్ణంగా నిర్లక్ష్యం చేస్తాం. చివరాఖరులో ఆత్మ శరీరాన్ని విసర్జించి తన మానాన తాను పోతుందన్నారు బాబా. నిజమే కదా అని అంటున్న ఏరుచ్‌కేసి తెరిపార చూస్తూ నిల్చుండిపోయానన్నారు ఫలహాటి. కొన్ని క్షణాలు...అమాయకంగా....

# చల్లపల్లిలో ప్రేమిక సహవాస్

కృష్ణాజిల్లాలోని చల్లపల్లిలో 23.09.2012, ఆదివారం ఉదయం 6.50 నుండి సాయంత్రం 4.30 దాకా బాబా ప్రేమిక సహవాస్ నిర్వహిస్తున్నట్లు సెంటర్ అధ్యక్షులు శ్రీ చుండూరి నాగేశ్వరరావు ఆహ్వానం పంపారు. మెహెరాబాద్ నుండి బాబా ట్రస్టు సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ బి. కల్చూరి, శ్రీమతి రాజశ్రీ మెహెర్‌నాథ్, శ్రీ బి.రామకృష్ణయ్య పాల్గొంటున్నట్లు శ్రీ చుండూరి తెలిపారు.

## డా।। జ్ఞాన కుమార్, బాబాలో ఐక్యం



డా।। జ్ఞాన కుమార్ (60) నిజామాబాద్, 2012 జూలై 3న, రాత్రి 8 గంటల ప్రాంతంలో తీవ్ర గుండెపోటుతో అవతారునిలో లీనమయ్యారు. మెహెర్‌బాబా బుర్రకథను చక్కగా గానం చేసేవారాయన. బాబా భజనలు, మెహెర్ నామాన్ని ఏకధాటిగా కొన్ని గంటలసేపు చెప్పేవారు. నిరంతరం బాబా నామస్మరణలో గడిపిన డా।। జ్ఞాన కుమార్ ధన్యులని, స్థానిక బాబా ప్రేమికులు అన్నారు.

## East West Gathering, 1962 Nov. 1st.

# మధుర జ్ఞాపకాలు

**Growing up with God by Sheela Kalchuri Fenster with DAVID FENSTER,** గ్రంధం ఆధారంగా.. షీలాజీ మాటల్లోనే....

**ఈస్ట్ – వెస్ట్** సమావేశాల్లో పాల్గొనేందుకై మెహెర్‌బాబా మెహెరాజాద్ నుండి 1962 అక్టోబరు 23న పూనేకు బయల్దేరి వెళ్ళారు. మే మందరం ఓ వారంరోజుల తర్వాత పూనే వెళ్ళి, రైల్వే స్టేషన్ దగ్గర్లోని ఒక హోటల్లో దిగాం. ఆ హోటల్‌లో బాబావారి ఆదేశాల మేరకు మా కోసం అన్ని ఏర్పాట్లూ చేశారు. నవంబరు ఒకటో తేదీన ప్రేమిక జన సందోహం అందరూ రాకముందునే ఉదయాన్నే గురుప్రసాద్‌కు మమ్మల్ని రమ్మనమని బాబా కబురు పంపారు. అలాగే మేమందరం అక్కడకు చేరుకుని అవతారుడిని దర్శించుకున్నాం. అక్కడ మరోమారు బ్రేక్‌ఫాస్ట్ చేశాం. అప్పటికే ఇసుకేస్తే రాలనంతమంది అనేక దూర ప్రాంతాల నుండి వచ్చారు. గురుప్రసాద్ గేటు బయటనే వేచివున్నారు. నేను బాల్కనీపైకి ఎక్కి చూశాను.

గురుప్రసాద్ హాలులో కొంతమంది భక్తులతో బాబా వున్నారు. ఆ దరిమిలా బాబా నాతో మాట్లాడుతూ చూశావా, ఆ విశాల ప్రాంగణంలో విదేశాల నుండి వచ్చిన పాశ్చాత్య భక్తుల కోసం ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేశామన్నారు. కుర్చీలతోపాటు కాళ్ళ క్రింద మెత్తని దిండ్లు ఏర్పాటు చేశాం, నీవు చూశావా? అని బాబా అడిగారు.

చూశాను బాబా అన్నాను. అలా అంటూనే – నాలో నేనుగా – ఎంత లేదన్నా మనకంటే పాశ్చాత్యులంటేనే బాబాకు ఒకింత అభిమానం ఎక్కువ అని నా మనస్సులోనే అనుకున్నాను! అందుకే వారికి సుతిమెత్తని కుర్చీలు, కాళ్ళ క్రింద మెత్తని దిండ్లు, తివాచీలు గట్రా ఏర్పాటు చేశారని అనుకున్నాను.

అవతారునికి తెలియనిది ఏముంటుంది!! నీ మనస్సులో ఏమనుకుంటున్నావో నాకు తెలుసని బాబా అన్నారు. భారతీయులందరి కోసం కూడా మంచి కుర్చీలు, ఒక విసనకర్ర ఏర్పాటు చేశాను. వారు కూడా నా ఎదుటనే కూర్చుంటారని బాబా అన్నారు. ఇంతకీ నీవెక్కడ కూర్చుంటావ్? అని బాబా నన్నడిగారు. నీకు ఎదురుగా, క్రిందనే కూర్చుంటాను బాబా అన్నాను.

నీవూ – మెహెర్‌నాథ్‌లు – నాకు భౌతికంగా, ఆధ్యాత్మికంగా కూడా చాలా దగ్గర సుమీ అని బాబా అన్నారు. ఇంతలో మా నాన్న (భావూజీ) ముందు వరుసలో వున్న మెత్తని కుర్చీల్లో మీరిద్దరూ కూర్చో రాదు. ఆ వెనుకనే వున్న చెక్క కుర్చీలో కూర్చోవాలని





బాబా ఎదుటనే గట్టిగా చెప్పాడు. నాకయితే బాబాకు ఎదురుగా వుండే మొదటి వరుసలోని ఆ మెత్తని కుర్చీల్లో కూర్చోవాలని వుందన్నాను. దాంతో మా నాన్న నాపై చివాట్ల దండకం మొదలు పెట్టాడు. నేనూ ఏమీ తగ్గ లేదు. ఆయనతో వాదనకు దిగాను. బాబా నా పక్షాన నిలిచారు. ఆ ముందు వరుస కుర్చీలు పాశ్చాత్యుల కోసమే అని ఎందుకంటావ్? అని బాబా – భావూజీని ప్రశ్నించారు. ఆ తెల్లవాళ్ళు మాకంటే గొప్పని ఆయననుకుంటున్నాడని – ఠపీమని అనేశాను. దగ్గర్లోనే వున్న తెలుగువాళ్ళు, హిందీవారు ఫక్కున నవ్వారు. మొదటి వరుస కుర్చీలు పాశ్చాత్యుల కోసమే ఏర్పాటు చేసినా, మొదటి రోజున ముందు వరుసలో కూర్చున్నవాళ్ళు రెండవరోజున రెండవ వరుసలో కూర్చోవాలని బాబా సూచించారు. ఈ వారం రోజులూ ఇదే దామాషాలో ఒకరోజు మొదటి వరుసలో కూర్చున్నవారు ఆ మరుసటి రోజు రెండో వరుసలో కూర్చోవాలన్నారు. ఇలాగే కొనసాగించమని బాబా సూచించారు.

ప్రతి రోజూ మధ్యాహ్నం పూట కొంతమందికి బాబా ఇంటర్వ్యూలు ఇచ్చారు. బాబా చుట్టూతా నేలమీద కొంతమంది పాశ్చాత్య భక్తులు కూర్చుని బాబాకేసి తదేకం చూస్తూ కళ్ళంబడి నీరు కార్చుతూ, బాబా సందేశాలు నోట్‌బుక్‌లో రాసుకుంటూ...అలా బాబా చుట్టూతా తిరుగుతుంటే, వాళ్ళ గురించి అంతక్రితం వరకూ నాలో వున్న అభిప్రాయం తప్పనిపించింది. నాతో పోల్చుకుంటే వారికి బాబా మీద ప్రేమ చాలా అధికం అనే భావం నాలో కల్గింది. నేను బాబాను ఎంతగానో ఆరాధిస్తాను. ప్రేమిస్తాను. ఐతే వాళ్ళలా కళ్ళంబడి నీళ్ళు నాకెప్పుడూ రాలేదు. బాబా కూడా వారితో చాలా సున్నితంగా సరళంగా, ప్రేమతో మాట్లాడటం చూశాను. పాశ్చాత్యులంతా బాబా గది వదిలి వెళ్ళిపోయాక, బాబాతో వారు నిన్నెంతగానో ప్రేమిస్తారని అన్నాను. నీవు చెప్పే ప్రతిమాటా వాళ్ళు నోట్‌బుక్‌లో రాసుకుంటున్నారు. నీకు దగ్గరగా కూర్చోవడానికి ఎంతగానో ఇష్టపడతారన్నాను.

నేను వాళ్ళను ప్రేమతో, వాళ్ళ చెక్కిళ్ళను నిమిరినంతసేపు వారు నన్ను ప్రేమిస్తారు. నా దగ్గరగా వుండాలనుకుంటారు. ఐతే వారికి మీలాంటి కష్టాలు ఎదురైతే ఒక్క క్షణం వాళ్ళు నా దగ్గరుండరు. పారిపోతారు. వాళ్ళలో క్రమేణా మార్పు తీసుకొస్తున్నాను. ఒక్కసారిగా వారిలో మార్పురాదని బాబా అన్నారు. మీరందరూ – ఒక ఫుట్‌బాల్ లాంటివారు. ఆ బంతిని గట్టిగా కొడితే, తిరిగి మన దగ్గరకే వస్తుంది. కానీ వారు అలాంటి వాళ్ళు కాదు. వాళ్ళు ఒక మట్టి కుండలాంటి వాళ్ళు. ఒక్క దెబ్బకొడితే, మట్టికుండ ముక్కచెక్కలైపోతుంది. అదే మీకూ – వారికీ – మధ్య ఉన్న తేడా. వాళ్ళని కూడా ఫుట్‌బాల్‌లాగా తీర్చిదిద్దాలి. వాళ్ళు ఇప్పుడిప్పుడే నా మార్గంలో పయనిస్తున్నారని బాబా అన్నారు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.